# ఫిర్యాదులపై తక్షణమే స్పందించండి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



6 లో

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 5 | జనవరి | 2025 | పేజీలు : 23





# పేదవాడికి అందని ద్రాక్షలా వైద్యం

- పేదోడి నడ్డి విరిచేలా చార్జీల పెంపు
- కార్పొరేట్ స్థాయి బిల్లులు, ఆర్.ఎం.పీ వైద్యం
- అనస్తీషియా మీద ప్రేమ, రోగుల చావుకొచ్చిందా..!
- నర్సంపేటలో మెడికల్ మాయాజాలం..!
- నర్సంపేట పట్టణంలో మళ్ళీ పెరగనున్న అనస్థీషియా చార్జీలు..?



నర్సంపేట, జనవరి 4, మేజర్ న్యూస్ (సూర్య): నర్సంపేట పట్టణంలో వైద్యం పేదవాడికి అందని ద్రాక్షలా తయారైందన్న విమర్శలు నానాటికి పెరిగిపోతున్నాయి. వైద్యం పేరిట అదనపు వసూళ్లు చేస్తుండటం ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఆస్పత్రికి వచ్చే రోగులు జబ్బుకు భయపడటం మానేసి డాక్టర్లు వేసే అదనపు మిగతా 2లో..

## అంధులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు

లూయిస్ బ్రెయిలీ అంధుల కొరకు ప్రత్యేక కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తా

ఎంపీ డాక్టర్ కడియం కావ్య

2 లో

## బ్రెయిలీ లిపి మహత్తరమైన ఆవిష్కరణ



2 లో

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కలెక్టర్ రాహుల్ శర్మ

ఘనంగా లూయిస్ బ్రెయిలి జన్మదిన వేడుకలు

అంగన్ ప్రీ స్కూలు పిల్లలకు ఏకరూప దుస్తుల పంపిణీ

మొగిలిచర్లలో జరిగే సభను

## విజయవంతం చేయాలి

సభా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి



7 లో



## అంధులకు అండగా

# కాంగ్రెస్ ప్రభుత్వం




హనుమకొండ, జనవరి 04, మేజర్ న్యూస్ సూర్య: అంధుల కోసం లిపిని సృష్టించి వారి జీవితంలో వెలుగులు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం హన్మకొండ జిల్లా పరిషత్ సమావేశ భవనంలో తెలంగాణ అంధ ఉద్యోగ మరియు ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో లూయిస్ బ్రెయిలీ 216వ జయంతి వేడుకలకు ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అంధులు సామాన్యులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుండేలా ఆలోచించి లూయిస్ బ్రెయిలీ ఆరు చుక్కలతో కూడిన లిపిని తయారు చేశారన్నారు. లూయిస్ బ్రెయిలీ చూపు కోల్పోయినందుకు నిరాశ చెందకుండా చూపులేని వారికోసం ప్రత్యేక లిపిని ఆవిష్కరించి ఆరాధ్య దైవంగా నిలిచాడని కొనియాడారు. నేటి ఆధునిక ఆవిష్కర్తలకు బ్రెయిలీ స్ఫూర్తి ప్రదాత అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడిన మీలో ప్రతి ఒక్కరు ఇతర విద్యార్థులకు ఆర్థికంగా అండగా నిలిచి చేయూత నందించి భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంధులకు అండగా నిలుస్తోందన్నారు. అంధుల కొరకు ప్రత్యేక కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. అనంతరం కేక్ కట్ చేసి అంధుల క్యాలెండర్ ను ఆవిష్కరించారు. బ్రెయిలీ లూయిస్ జన్మదినం సందర్భంగా రక్త దానం చేసిన చేసిన అంధులను ఎంపీ అభినందించి వారికి సర్టిఫికేట్ లను అందజేశారు. కార్యక్రమంలో వరంగల్ డబ్ల్యుఓ రాజమని, జయంతితదితరులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా ఎస్ఐని కలిసిన బిఆర్ఎస్ నాయకులు



శాయంపేట, జనవరి 04,(సూర్య న్యూస్ ): శాయంపేట మండలానికి నూత నంగా వచ్చిన ఎస్సై జక్కుల పరమేష్ ని మర్యాదపూర్వకంగా మండల బిఆర్ఎస్ నాయకులు కలసి శాలువా కప్పి సన్మానం చేసారు. ఎస్సై ని కలిసిన వారిలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి నాయకులు లత -లక్ష్మారెడ్డి, గంట శ్యాంసుందర్ రెడ్డి, వలుపదాసు చంద్ర మౌళి, మారపల్లి నందం, మారపల్లి మోహన్, కరుణ్ బాబు, సంజీవరావు, పాపారావు,రవీందర్ రెడ్డి, ఆదిరెడ్డి,కొమ్ముల రాకేష్, రవీందర్ పాల్గొన్నారు.

# పేదవాడికి అందని ద్రాక్షలా వైద్యం

నర్సంపేట, జనవరి 4, మేజర్ న్యూస్ (సూర్య): నర్సంపేట పట్టణంలో వైద్యం పేదవాడికి అందని ద్రాక్షలా తయారైందన్న విమర్శలు నానాటికి పెరిగిపోతున్నాయి. వైద్యం పేరిట అదనపు వసూళ్లు చేస్తుండటం ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఆస్పత్రికి వచ్చే రోగులు జబ్బుకు భయపడటం మానేసి డాక్టర్లు వేసే అదనపు బిల్లుకు తీవ్రంగా భయ పడుతున్న ఘటనలు అనేకం నర్సంపేట పట్టణంలో చోటుచేసుకోవడం గమనార్హం.

### ఓపీ మొదలు.. మెడిసిన్ వరకు బాదుడే..!

అనారోగ్యంతో ఆస్పత్రికి వచ్చే రోగులను ఓపీ మినిమం 300 నుండి 400 వరకు వసూలు చేస్తున్నారు. అనంతరం టెస్టుల పేరుతో తక్కువలో తక్కువ 1500 నుండి 2000 వసూలు చేయడం తప్పనిసరి అయిందని వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. టెస్టులో ఏదన్నా పాజిటివ్ గా తేలితే ఇక అంతే సంగతులు. ఫీజుల పేరుతో రోగికి లేని గుండె నొప్పిని తెప్పిస్తున్నారని అటు రోగులు ఇటు పలు పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. రోగుల బెడ్ ఛార్జ్ 3000 నుండి 5000 వరకు, ఆపరేషన్ చిన్నది 5000 నుండి 10000 వరకు వసూలు చేస్తున్నారు. సర్జరీ ఇంకా కొంచం పెద్దది ఐతే ఇంకా చెప్పనవసరం లేదు. వీటితో పాటుగా ఆపరేషన్ అసిస్టెన్స్, డ్యూటీ నర్సింగ్ ఛార్జ్, వార్డు ఇంచార్జి ఛార్జ్,డ్యూటీ డాక్టర్ ఛార్జ్ లతో రోగులతో కొత్త రోగం తెచ్చేలా ఉంది. ఒక్కోసారి రోగుల బాధ చూడలేక ఓపీ ఫీజు తక్కువ తీసుకునే డాక్టర్లను సైతం పాయింట్ ఔట్ చేస్తూ అలా తక్కువ వసూలు చేయడం సరైన పద్ధతి కాదని పెద్దలు హెచ్చరించడం వివాదానికి కారణం అవుతుందన్న చర్చ సైతం జరుగుతున్నది.

### మెడిసిన్ మాయాజాలం..!

నర్సంపేటలోని పలు ఆస్పత్రులల్లో మెడిసిన్ కేవలం వాళ్ళ దగ్గర మాత్రమే దొరుకుతుంది. మెడిసిన్ ఎమ్మార్పీ ధరకు అమ్ముకుంటారు కానీ ముందుగానే ఆ ఎమ్మార్పీ కంపెనీలతో మాట్లాడుకుని వారికి నచ్చిన ఎమ్మార్పీ ధరను మెడిసిన్ మీద ప్రింట్ చేసుకోవడం గమనార్హం. ఎమ్మార్పీ కన్నా ఎక్కువ ధరకు అమ్మకూడదని చట్టం చెబుతోంది. అందుకే వారి సొంత మెడిసిన్ వీళ్ల నిర్ణయించిన ధరకు వారికి నచ్చిన కంపెనీలతోనే మనకు ట్రీట్మెంట్ చేస్తున్నారు. అధిక ధరలు వసూలు చేస్తూ రోగుల జేబులు గుల్ల చేస్తున్నారు.

ఇప్పటికే ధరలు పెంచి జనాల నడ్డి విరుస్తున్నది చాలదన్నట్లు.. వాళ్ళ అనుస్తిషియా ఫీజు తక్కువ వస్తుంది అని అనుకున్నాడో ఏమో ఛార్జ్ పెంచాలని ప్రపోజల్ పెట్టినట్టు విశ్వసనీయ సమాచారం.! ఇదిలా ఉండగా ఈ పెంపును కొంతమంది డాక్టర్లు వ్యతిరేకిస్తున్నట్టు కూడా సమాచారం.! ఇప్పటికే కార్పొరేట్ ఫీజులు వసూలు చేస్తూ సరైన సదుపాయాలు లేకుండా అరకొర వసతులతో వైద్యం అందిస్తున్నారన్న అపవాదు మూ టగట్టుకుంటున్నారు. చార్జీలను బలవంతంగా పెంచుతూ ధనార్జనే ధ్యేయంగా ప్రజల ఆరోగ్యాలతో ఆడుకుంటూ రోగుల జేబులకు చిల్లు పెడుతున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీటిని పర్యవేక్షిం చాల్సిన అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఒక అడుగు ముందుకు వేసి అన్ని ఆసుపత్రులు సిండికేట్ గా మారి ఒకే రకంగా బిల్లులు తీసుకోవాలని ఉచిత సలహా ఇచ్చినట్టు సమాచారం. కొత్త వాటికి పర్మిషన్స్ లేవు పాత వాటికి రెన్యువల్స్ లేవు. అడిగే నాథుడు లేడు.ఈ నేపథ్యంలోనే పూటకొక ప్రయివేటు ఆస్పత్రి నర్సంపేటలో పుట్టుకొస్తున్నాయి.

# బ్రెయిలీ లిపి మహత్తరమైన ఆవిష్కరణ




### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కలెక్టర్ రాహుల్ శర్మ

### ఘనంగా లూసిస్ బ్రెయిలి జన్మదిన వేడుకలు

### అంగన్ ప్రీ స్కూలు పిల్లలకు ఏకరూప దుస్తుల పంపిణీ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 04 మేజర్ న్యూస్:బ్రెయిలీ లిపి మహత్తరమైన ఆవిష్కరణ అని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కలెక్టర్ రాహుల్ శర్మ లు అన్నారు. శనివారం ఘనంగా లూసిస్ బ్రెయిలి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాలకు పూర్వ ప్రాథమిక విద్యా పరికరాలు, అంగన్ ప్రీ స్కూలు పిల్లలకు ఏకరూప దుస్తుల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ లు పాల్గొని పిల్లలకు పరికరాలు దుస్తులను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు గ్రామీణ ప్రాంతాల్లో పిల్లల శారీరక, మానసిక అభివృద్ధికి ఎంతో సహాయపడుతున్నాయని కొనియాడారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలు ప్రతి అంగన్వాడీకి చేరాలనే లక్ష్యంతో పని చేయాలని సూచించారు. జిల్లాలోని రెండు అంగన్వాడీ ప్రాజెక్టు లకు 394 ర్యాక్స్, 334 రౌండ్ టేబుల్స్, 334 రెక్టాంగిల్ టేబుల్స్, 408 మ్యాపులు పంపిణీ చేశామని అన్నారు. అదే విధంగా లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలు సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. లూయిస్ బ్రెయిలీ కంటిచూపు లేని వారికోసం ఎంతో శ్రమపడి లూయిస్ బ్రెయిలి కనిపెట్టారని అన్నారు. లూయిస్ బ్రెయిలి జీవితంలో చేసిన విశేష సేవలను గుర్తుచేసుకుంటూ అంధుల కోసం తయారు చేసిన బ్రెయిలీ లిపి



మహత్తరమైన ఆవిష్కరణ అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమాలలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సంక్షేమ అధికారి చిన్నయ్య, సీడీపీఓ లు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు బాలకిషోర్ ఆర్థిక సహాయం



గీసుగొండ జనవరి 4 మేజర్ న్యూస్ (సూర్య): మరియాపురం,ఊకల్ (హ)-రాంనగర్ గ్రామాలకు చెందిన రఘుసాల శంకరయ్య,మున్నంగి వెంకట్ రెడ్డి ఇటీవలే అనారోగ్య కారణాలతో మరణించారు.విషయం తెలుసుకున్న ప్రముఖ పారిశ్రామికవేత్త, ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి ఆర్థిక సహాయాన్ని పంపగా మృతుల కుటుంబాలకు 5వేల రూపాయల చొప్పున రెండు కుటుంబాలకు 10 వేల రూపాయలను కాంగ్రెస్ నాయకులు అల్లం మర్రి రెడ్డి, వీరగోని రాజ్ కుమార్ బాధిత కుటుంబాలకు అందచేసి మనో ధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో తుప్పరి ఉదయ్,కక్కర్ల సుభాష్,దోనికి కొమురయ్య,కేలోతు స్వామి చౌహాన్, చిందం శివ,తిరుమల రెడ్డి దిలీప్,జాన్ పాల్, బిట్ల శివ,నాగరాజు, దశరథం, రాజు, చిరంజీవి, మదన్మోహన్, శేషగిరి, రాజేష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## నేను భూ కబ్జాలకు పాల్పడలేదు

### కావాలనే నాపై దుష్ప్రచారం: బి.తిరుపతి రెడ్డి



గీసుగొండ జనవరి 4 మేజర్ న్యూస్ (సూర్య)తాను భూ కబ్జాలకు పాల్పడుతున్నట్లు వచ్చిన వార్తను ఖండిస్తున్నట్లు కీర్తీనగర్ కు చెందిన కాంగ్రెస్ నాయకులు తిరుపతి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.గరిబ్ నగర్ కాలనీ కి చెందిన కాంగ్రెస్ నాయకుడు సారయ్య తనపై కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు.తాను భూ కబ్జాలకు పాల్పడినట్లు నిరూపించాలని డిమాండ్ చేశారు.తాను కాంగ్రెస్ నాయకుడిగా మాత్రమే ఉన్నానని,హౌసింగ్ బోర్డ్ సొసైటీ అధ్యక్షులుగా లేనని తెలిపారు. తనపై ఆరోపణలు చేసినవారే అంబేద్కర్ పేరుతో భూ కబ్జాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు.ఇదే విషయమై స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా సదురు వ్యక్తులపై చర్య తీసుకుంటామని తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు.

## నాన్ గెజిటెడ్ వెటర్నరీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా సతీష్



గీసుగొండ జనవరి 4 మేజర్ న్యూస్ (సూర్య) తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నరీ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులుగా సూర్య పల్లి సతీష్ ఇటీవల ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఎలుకుకుర్తి హవేలీ గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేష్ ఆద్వర్యంలో సతీష్ ను శాలువాతో సత్కరించార.ఈ కార్యక్రమంలో గ్రామ ఆయుర్వేదిక్ డాక్టర్ మైదం రాజు కారోబార్ శంకర్, నాయకులు ఐలోని అభిషేక్, మంద రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి పంట సాగుపై రైతులతో క్షేత్ర సందర్శన

### పంట దిగుబడిపై రైతులకు అవగాహన

### అన్నదాతను సన్మానించిన కళ్యాణి ట్రేడర్స్ పాపిరెడ్డి



రేగొండ, జనవరి 04, మేజర్ న్యూస్ (సూర్య): రేగొండ మండలం రంగయ్యపల్లి గ్రామంలో చేలిక రాజన్న అనే వ్యవసాయ రైతు భూమిలో శ్రీరామ్ బయో సీడ్ జెనెటిక్స్ కంపెనీ వారి మిర్చి విత్తనాలు యామినీ తేజ రకం పంట రెండున్నర ఎకరాలు వేయడం జరిగింది. అట్టి మిర్చి పంట దిగుబడి ఎక్కువగా వస్తున్నదని, రైతులకు అరుదైన విత్తనాలు అందిస్తున్నామని శనివారం పరకాల కళ్యాణి ట్రేడర్స్ యజమాని మాడుగుల పాపిరెడ్డి ఆధ్వర్యంలో రంగయ్యపల్లి గ్రామంలో చుట్టు పక్క గ్రామాల నుండి 200 మంది రైతులతో కంపెనీ మార్కెటింగ్ ఆఫీసర్ నవీన్, టీం లీడర్ భరత్ తో కలిసి క్షేత్ర సందర్శన చేయడం జరిగింది. అనంతరం మిర్చి పంట రైతును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అన్నదాతలు యామిని తేజ రకం పంట వేయడం వలన అధిక దిగుబడి వచ్చి అన్నదాతలు లాభాల బాటలో నడుస్తారని,వైరస్ లాంటి రోగాలకు యామిని తేజ రకం తట్టుకుంటుందని అన్నారు. రైతు రాజన్న మాట్లాడుతూ.. రంగయ్యపల్లి గ్రామంలో నేను రెండు సంవత్సరాలుగా యామిని తేజ రకం మిర్చి పంట వేయడం జరుగుతున్నదని,పంట అధిక దిగుబడి వస్తున్నదని ఎకరా కు 35 క్వింటాళ్ల దిగుబడి రావడం జరుగుచున్నదని అన్నారు. యామిని తేజ రకం పంట వేయడం వలన అధిక దిగుబడి వచ్చి రైతులు లాభదాయకం జరుగుతుందని తోటి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.





# మోకాళ్లపై కూర్చొని సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన



### 27వ రోజుకు చేరిన నిరవధిక సమ్మె

భూపాలపల్లి సూర్య, ప్రతినిధి జనవరి 04 మేజర్ న్యూస్: శాసనసభ ఎన్నికల ముందు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సమగ్ర శిక్ష ఉద్యోగులు మోకాళ్లపై కూర్చొని నిరసన తెలిపారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నక్క తిరుపతి, కుమారస్వామి, జిల్లా బాద్యులు రామయ్య, పిఆర్ సి రాష్ట్ర అధ్యక్షుడు పెండ్యాల దేవరాజు మద్దతు తెలిపారు. న్యాయమైన సమస్యలు తీర్చాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్షా ఒప్పంద ఉద్యోగులు చేపట్టిన నిరసన దీక్ష శనివారం 26వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సం ఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కంకల రాజయ్య, జిల్లాఅధ్యక్షులు చాంద్ పాషా, ప్రధాన కార్యదర్శి తోకల వేణు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజే షన్ చేయాలని, ఉద్యోగులకు 10 లక్షల హెల్త్ కార్డులు, సమగ్ర శిక్ష మహిళా ఉద్యోగులకు 108 రోజులు వేతనం తో కూడిన ప్రసూతి సె లవులు, 61 సంవత్సరాలు నిండిన ఉద్యోగులకు 20 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్. మరణించిన ఉద్యోగ కుటుంబాలకు 15 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ మహిళా ఉద్యోగుల మాదిరిగా అన్ని రకాల సెలవు లు ప్రభుత్వం వెంటనే ప్రకటించి వారి జీవితా లలో వెలుగులు నింపాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు చాలీచాలని వేతనంతో అత్యంత దుర్భర పరిస్థితులలో జీవనం గడుపుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రెగ్యులర్ చే యాలని, లేనిపక్షంలో పే స్కేల్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా బాద్యులు మహేందర్ రెడ్డి, చంద్రకళ, నరేష్, రాజు, తిరుపతి, సుదర్శన్, కనకలక్ష్మి, సతీష్, రాజు, కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.





## మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలి

### జాబ్ మేళా పోస్టర్ల ఆవిష్కరణ

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు, సూర్యప్రతినిధి జనవరి 4 (మేజర్ న్యూస్): జిల్లా గ్రామీణాభివృద్ధి - ఈజీ ఎం ఎం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తెలుపుతూ శనివారం కలెక్టర్ తన ఛాంబర్లో జాబ్ మేళా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రసిద్ధిగాంచిన 50 ప్రైవేటు కంపెనీల నుండి ఈనెల 7న పి ఎస్ ఆర్ గార్డెన్స్ చల్వాయి నందు నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాకు నిరుద్యోగ యువతీ యువకులు హాజరై వివిధ కంపెనీ లలో ఉద్యోగం పొంది విధంగా, మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జ్ ఎం. సంపత్ రావు, కలెక్టరేట్ ఏవో రాజ్ కుమార్, డిపిఆర్ఓ రఫిక్, డిపిఎం ఏ.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరా మహిళా శక్తి పథకం ద్వార

## సంచార చేపల విక్రయాలు

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి, జనవరి 04 మేజర్ న్యూస్:ఇందిరా మహిళా శక్తి పథకం ద్వార సంచార చేపల విక్రయాలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.శనివారం ఐడిఓసి కార్యాలయంలో మత్స్య శాఖ ఆధ్వర్యంలో సంచార వాహనాన్ని మహిళాశక్తి సంఘాలకు అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపటిన ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా సంచార చేపల విక్రయానికి 10 లక్షల విలువ గల సంచార చేపల విక్రయ వాహనం మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ పథకం ద్యారా చేపల వ్యాపారం, తినడానికి తయారుగా ఉన్నచేపల ఉత్పత్తులు, విలువ పెంచే ఉత్పత్తుల తయారీ, చేపల ఆహార వ్యాపారం చేకుకోవడానికి లబ్దిదారులకు సంచార మత్స్య విక్రయ వాహనాలు లబ్దిదారునికి అందజేయటం జరిగిందని తెలిపారు. ఇందిరా మహిళ శక్తి పథకం ద్యారా జయశంకర్ భుపాలపల్లి జిల్లాలోని మల్హార్ మండలంలో తాడిచెర్ల గ్రామానికి చెందిన చిగిరి మీనకు మూడు రోజుల పాటు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్మెంట్ శిక్షణ ఇచ్చి 60 శాతం సబ్సిడీతో సంచార మత్స్య విక్రయ వాహనం ఇవ్వడం జరిగిందని తెలిపారు. మహిళా సంఘాల ఆర్దిక బలోపేతానికి ప్రభుత్వం తీసుకున ఈ నిర్ణయం దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ అధికారి అవినాష్, డిఆర్డీఓ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్యాన్ని ఎంచుకుని పట్టుదలతో చదవాలి

### హాస్టల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

### బాలికలకు రగ్గులు దుప్పట్ల పంపిణీలో

### ఎమ్మెల్యే జిఎస్సార్, కలెక్టర్ రాహుల్ శర్మ

చిట్యాల, జనవరి 4 మేజర్ న్యూస్: విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ఉన్నత స్థాయి కి ఎదగాలని విద్యా, వైద్య రంగాలను ప్రభుత్వం రెండు కళ్ళ గా భావించి ప్రాధాన్యత ఇస్తున్నట్లు భూపాలపల్లి శాసనస భ్యులు గండ్ర సత్యానారాయణ రావు, కలెక్టర్ రాహుల్ శర్మ లు అన్నారు. శనివారం మండల కేంద్రం లోని మోడల్ స్కూల్ కస్తూర్బా గాంధీ విద్యాలయంలో బాలికలకు దుప్పట్లు, రగ్గులను ఎమ్మెల్యే, కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్ రాహుల్ శర్మ లు మాట్లాడుతూ చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున హాస్టల్లో ఉన్న విద్యార్థులు స్నానాలు చేయడానికి ఇబ్బందులు పడుతున్నారని గీజర్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని సంక్షేమ, మోడల్, రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు దుప్పట్లు, రగ్గులు పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. అన్ని సంక్షేమ అధికారులతో సమావేశం నిర్వహించి మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రతిపాదనలు ఇవ్వాలని నివేదికలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులు చదువుకోవడానికి అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయక ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు. ఎవైనా సమస్యలు ఉంటే తెలియజేయాలన్నారు. విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తే కట కటాలను పంపిస్తామని ఎంత మాత్రం ఉపేక్షించబోమని హెచ్చరించారు. విద్యార్థులకు విద్యార్థి దశలోనే పోషకాలతో





కూడిన ఆహారం అందించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మీ తల్లి దండ్రులు కాయకష్టం చేస్తూ మేము పడిన ఇబ్బందులు, బాధలు తమ పిల్లలు పడకూడదని, వారి ఆశయాలను మీరు నెరవేర్చే స్థాయికి ఎదగాలని సూచించారు. లక్ష్యాన్ని ఎంచుకుని కృషి, పట్టుదలతో చదవాలని చదువుకోవడానికి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం మీ పట్ల పేరెంట్స్ బాధ్యత తీసుకుంటుందని తెలిపారు. మీకు ఎలాంటి లోటు లేకుండా ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలో సమానంగా రాణించాలని తెలిపారు. మీకు సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత తీసుకుంటామని, చదవాల్సిన బాధ్యత మీపైన ఉందన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు వేడి నీటి కొరకు గీజర్స్, సురక్షిత మంచి నీటి కొరకు ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. అన్ని సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు రగ్గులు, దుప్పట్లు అందిస్తున్నట్లు తెలిపారు. కామన్ మెనూ అమలు చేస్తున్నామని, నిరంతరం తనిఖీలు చేస్తమని ఏదైనా సమస్య ఉంటే తెలి యచేయాలని స్పష్టం చేశా రు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, విద్యాశాఖ అధికారి రాజేందర్, బీసీ సంక్షేమ అధికారి శైలజ, తహశీల్దార్ నల్లబెల్లి హేమ, ఎంపీడీవో జయశ్రీ, మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి సత్య నారాయణ, ఎంఈఓ కోడేపాక రఘుపతి, స్పెషల్ ఆఫీసర్ సుమలత, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, నాయకులు మొకిరాల మధు వంశీ కృ ష్ణ, పులి తిరుపతిరెడ్డి, ఓరం సమ్మయ్య, కామిడి రత్నాకర్ రెడ్డి, దొడ్డి కిష్టయ్య, గడ్డం కొమురయ్య, అల్లకొండా కుమార్, బుర్ర లక్ష్మణ్ గౌడ్, బుర్ర శ్రీనివాస్, గజ్జి రవి, అరేపల్లి మల్లయ్య, పుల్లూరి సతీష్, అల్లం రాజు, గుండ రవీందర్, నర్రా శివరామ కృష్ణ, సర్వ శరత్ కుమార్, నాగరాజు, కిషన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలి

### ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రగతి పై

### సమీక్షించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు, సూర్యప్రతినిధి జనవరి 4 (మేజర్ న్యూస్): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేను అత్యంత పారదర్శకంగా నిర్వహించి నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పురోగతిని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలసి సమీక్షించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చేందుకు మొబైల్ యాప్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ఇబ్బందులు, ఇప్పటివరకు సేకరించిన వివరాలను ఆన్లైన్లో అప్లోడ్ చేసిన వివరాల గురించి అధికారులతో తెలుసుకున్నారు. వివరాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. తక్కువగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే నమోదులో వెనుకంజలో ఉన్న మండలాల ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని గ్రామస్థాయిలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పూర్తి చేయాలన్నారు. పీఎం ఆవాస్ యాప్లో సర్వేయ ర్లు ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరించి ఇందిరమ్మ యాప్లో లాగిన్ అయ్యి వివరాలను పక్కాగా నమోదు చేయాలన్నారు. నిర్ణీత గడువులోగా సర్వేను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు తీరు క్లస్టర్ల వారిగా పని దినాలు, చేపడుతున్న పనులు, తదితర అంశాల పై కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీఓ, మండల ప్రత్యేక అధికారులు, ఎపిడి, ఎంపిడిఓ లు, ఎంపిఓలతో సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నర్సరీలు, వనమహోత్సవం, తదితర అంశాల పై అన్ని మండలాల ఎంపిడిఓ లు ఆయా మండలాల్లో సాధించిన లక్ష్యాల ను అడిగి తెలుసుకున్నారు.మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన లక్ష్యాలను గడువు లోగా పూర్తి చేయాలనీ ఆదేశించారు. జిల్లాలో మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజి, శ్రీనిధి ద్వారా అర్హత కలిగిన సంఘాలకు రుణాలనువచ్చే జనవరి 31 లోగా టార్గెట్ ప్రకారం రుణాలను పంపిణీ చేపట్టాలని తెలిపారు. లక్ష్యానికి అనుగుణంగా పంపిణీ చేయాలని తెలిపారు. అదే విధంగా రుణాల పంపిణీతో పాటు రికవరీ వంద శాతం చేయాలని తెలిపారు. క్షేత్ర స్థాయి సిబ్బందితో సమీక్షించాలని, రికవరుల పై ప్రత్యేక శ్రద్ధ కనబరాచాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా మండలాల్లో సాధించిన లక్ష్యాల ను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, ఎల్డీఎం, ఏపిడి, మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపీఓ, ఏపిఓ, ఏపిఎం, సిసి, ఎస్బీఎం, టిఏ లు, పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు

# పటిష్ట చర్యలు






**రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్**

**రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి**

**జిల్లా హెడ్ క్వార్టర్ లో రోడ్డు భద్రతా ప్రమాణాలపై భారీ ర్యాలీ**

**రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహనపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొన్నం ప్రభాకర్**




ములుగు, సూర్యప్రతినిధి జనవరి 4 (మేజర్ న్యూస్): రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం మంత్రి, హైదరాబాద్ నుంచి రోడ్లు, భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పి షభరిష్, ఆర్డీఓ కే. వెంకటేష్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కార్యక్రమాలు ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పిల్లల్లో రోడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత ప్రతి జిల్లా, మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు. ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రోడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు. రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, రోడ్డు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి పని చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం ఉండాలని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళల ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాలలో బస్సులు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. రవాణా శాఖ అధికారులు రోడ్డు భద్రతా కార్యక్రమాలను ముందుండి నిర్వహించాలని, పాఠశాలల్లో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని, వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు అందించే ఆహార నాణ్యతను కలెక్టర్లు, ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని, కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని , నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ ఉండవద్దని అన్నారు. రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్ మాట్లాడుతూ, జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరిగే రోడ్డు ప్రమాదాలలో 75 శాతం డ్రైవర్ తప్పుల వల్ల జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలు, పాటించాల్సిన నియమ నిబంధనలపై అవగాహన కల్పించాలని అన్నారు. రోడ్లపై ప్రమాదాలు జరిగినప్పుడు అంబులెన్స్ ఏ ఆసుపత్రికి తీసుకుని రావాలి ఒక ప్రణాళిక ఉండాలని, దీనిపై అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రతి జిల్లా స్థాయిలో ఉన్న రోడ్డు సేఫ్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియా గుర్తించాలని, అక్కడ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతి పాఠశాల పరిసరాలలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు చిన్నతనం నుంచి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ఉండాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై లోకల్ ఎఫ్ఎం రేడియో, కేబుల్ చానల్స్ లో టెలికాస్ట్ అయ్యేలా చూడాలని అన్నారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రోడ్లు, జాతీయ రహదారుల్లో అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా జిల్లా రవాణా శాఖ అధికారి పర్యవేక్షించాలని సూచించారు. ఈ వీడియో సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

# రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి




**జిల్లా హెడ్ క్వార్టర్ లో పిల్లలచే రోడ్డు భద్రతా ప్రమాణాల పై భారీ ర్యాలీ**

**గురుకులాల్లో పిల్లలకు అందించే ఆహార నాణ్యత పై తనిఖీలు నిర్వహించాలి**

**రాష్ట్ర బీసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

హన్మకొండ ప్రతినిధి, జనవరి 04, మేజర్ న్యూస్ సూర్య: రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుండి రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత వారోత్సవాల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని నేడు రొడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల పై వేడుకలు ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పిల్లల్లో రొడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత విద్యార్థులచే ప్రతి జిల్లా , మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు. భారీ తుఫాన్లు, వరదలు, రోగాల వల్ల పోయే ప్రాణాల కంటే ప్రమాదంలో అధికంగా ప్రాణాలు కోల్పోతున్నామని, రొడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి పని చేయాలని అన్నారు. రొడ్డు భద్రతా ప్రమాణాలను పిల్లల సిలబస్ లో కూడా పెట్టేలా చూస్తామని అన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించని వారి లైసెన్స్ రద్దు చేసి భవిష్యత్తులో జారీ చేసేందుకు వీలు లేకుండా సాఫ్ట్వేర్ రూపొందించేందుకు ప్రయత్నిస్తున్నామని, ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం ఉండాలని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. రవాణా శాఖ అధికారులు దొడ్డు భద్రతా కార్యక్రమాలను ముందుండి నిర్వహించాలని, పాఠశాలలో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని, వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు అందించే ఆహర నాణ్యతను కలెక్టర్లు , ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని, ఆహర సరఫరా చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని , నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ ఉండవద్దని అన్నారు.

**రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్ మాట్లాడుతూ**

జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరిగే రొడ్డు ప్రమాదాలలో 75 శాతం డ్రైవర్ తప్పుల వల్ల జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలు, పాటించాల్సిన నియమ నిబంధనల పై అవగాహన కల్పించాలని అన్నారు.రోడ్ల పై ప్రమాదాలు జరిగినప్పుడు అంబులెన్స్ ఏ ఆసుపత్రికి తీసుకుని రావాలి ఒక ప్రణాళిక ఉండాలని, దిని పై అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు.పాఠశాలల్లో విద్యార్థులకు చిన్నతనం నుంచి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ఉండాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై లోకల్ ఎఫ్.ఎం రేడియో, కేబుల్ చానల్స్ లో టెలికాస్ట్ అయ్యేలా చూడాలని అన్నారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రోడ్లు, జాతీయ రహదారుల్లో అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా జిల్లా రవాణా శాఖ అధికారి పర్యవేక్షించాలని సూచించారు.

**కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య మాట్లాడుతూ**

జిల్లాలో అన్ని పాఠశాలల ప్రిన్సిపాల్ బాధ్యులతో కూడిన వాట్సాప్ గ్రూపులు తయారు చేసి ప్రతిరోజు వారికి రహదారుల భద్రతపై ఒక సందేశాన్ని పంపిస్తామని దానిని వారు పాఠశాలలో ఉదయం జరిగే అసెంబ్లీలో పిల్లలకు వివరిస్తారని, ఈ నెలలోని ప్రతిరోజు రహదారి భద్రతపై పిల్లల కు అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ అప్పయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, ఆర్ఎం ఆర్టిసి భాను ప్రసాద్, ఈఈ ఆర్ అండ్ బి సురేష్, ఈ ఈ నేషనల్ హైవే మనోహర్, ఆర్టిఓ వేణుగోపాల్, కాజీపేట, పరకాల ఏసీపి లు తిరుమల్, సతీష్, ఇతర ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# శానిటేషన్ నిర్వహణ లో ప్రజా భాగస్వామ్యం అవసరం

**బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే**

**6,49 డివిజన్ లలో తడి పొడి చెత్త**

**నిర్వహణ పై అవగాహన**

**సమగ్ర శానిటేషన్ నిర్వహణకు రెండు**

**డివిజన్ లలో మోడల్ శానిటేషన్**



వరంగల్ ప్రతినిధి జనవరి4 మేజర్ న్యూస్(సూర్య): శానిటేషన్ నిర్వహణ లో ప్రజా భాగస్వామ్యం అవసరం అని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అభిప్రాయపడ్డారు. సమగ్ర శానిటేషన్ నిర్వహణలో భాగంగా జీ డ బ్ల్యూ ఏం సి తరపున ఎంపిక చేసిన 6 వ డివిజన్ కిషన్ పుర,49వ డివిజన్ పరిధిలోని రెవెన్యూ కాలనీ ప్రాంతాలలో తడి పొడి చెత్త నిర్వహణలో భా గంగా ప్రజలతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొ ని సానిటేషన్ నిర్వహణ క్రమం లో ప్రజలు అందించాల్సిన సహకారం గు రించి తెలియజేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 66 డివిజన్ లలో సమర్ధవంత సానిటేషన్ నిర్వహణ లో భాగంగా వరంగల్



హనుమకొండ ప్రాంతాలలో మోడల్ గా నిర్వహించడానికి పలు డివిజన్లను ఎంపిక చేసి అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ఎంపిక చేసిన డివిజన్ లలో ప్రయోగాత్మకంగా సమగ్ర సానిటేషన్ విధానాలను అమలు కోసం హన్మకొండ ప్రాంతం లో 6, 49 వ డివిజన్ల ను ఎంపిక చేసి అమలు చేయనున్నట్లు తెలిపారు.ఇందుకోసం సంబంధిత డివిజన్ లలోని కాలనీ లలో గల అపార్ట్మెంట్ వాసులు ఎన్జీవోలు విద్యాసంస్థలు సహకరించాలని కోరారు. తడి పొడి చెత్తను ఆయా గృహ యాజమాన్యాలు వేరుగా అందించాల్సి ఉంటుందని ఎంపిక చేసిన డివిజన్ల లో వారంలో ప్రతినిత్యం తడి చెత్తను సేకరించి బయో కంపోస్టు యూనిట్లకు పంపించడం రెండుసార్లు మాత్రమే పొడి చెత్తను సేకరించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు . తడి చెత్తను ఎరువుగా మార్చడానికి కార్పొరేషన్ తరపున అదనంగా 10 బయో కంపోస్ట్ యూనిట్లను ఏర్పాటు చేయనున్నామని, తడి పొడి చెత్తను సమర్ధవంతంగా నిర్వహించడానికి నగరవాసులు తగు సూచనలు చేసే ఉపయుక్త సూచనలను స్వీకరించి అమలు చేస్తామని కమిషనర్ అన్నారు. తడి చెత్తను ఎరువుగా మార్చడానికి బయో కంపోస్ట్ యూనిట్ల ఏర్పాటుకు అంబేద్కర్ జంక్షన్ సమీపంలో గల బల్దియా గెస్ట్ హౌస్ ప్రాంతాన్ని పరిశీలించిన కమిషనర్ మాట్లాడుతూ ప్రతిరోజు 10 టన్నుల చెత్తను కాంపోస్టు చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని బయో కంపోస్ట్ యూనిట్ల ఏర్పాటుకు పట్టణ ప్రణాళిక సిబ్బందితో కలిసి అవసరమైన భూసేకరణ జరపాలని,హన్మకొండ లో ఎంపిక చేసిన 2 డివిజన్ లలో సానిటేషన్ అవగాహన కార్యక్రమాలు పూర్తికాగానే చెత్త సేకరణ కార్యాచరణ మొదలుపెట్టాలని ఇందుకు సంబంధించి ఆయా కాలనీ వాసులకు నిర్దేశిత సమయం తో పాటు స్వచ్ఛ ఆటో ల సంబంద రూట్ మ్యాప్ అందజేసి చెత్త సేకరణ పక్కాగా జరపాలని అన్నారు . పొడి చెత్తను సేకరించిన అనంతరం రీసైక్లింగ్ ప్రక్రియ కోసం ఐటిసి వారికి అందజేయాలని మిగిలిన వ్యర్ధాలను రాం పూర్ లోగల బయో మైనింగ్ యూనిట్ కు తరలించాలని, శానిటేషన్ ప్రక్రియలు దశల వారిగా అమలు చేస్తే అనుకున్న ఫలితాలు సాధించవచ్చని కమిషనర్ అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్ సి ఏం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి హార్టికల్చర్ అధికారులు లక్ష్మారెడ్డి రమేష్ ఏం హెచ్ ఓ డాక్టర్ రాజేష్ ఈ ఈ మహేందర్ సానిటరీ ఇన్స్పెక్టర్లు అనిల్ సంపత్ రెడ్డి ఐ టి సి ప్రతినిధి పవన్ తోపాటు స్థానికులు శ్రీహరి పవన్ అనంత్ సాంబమూర్తి ప్రసాదరావు శ్రీకాంతాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన ధరల జీఓ ను వెంటనే విడుదల చేయాలి

**ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రాజు గౌడ్**

**4వ రోజుకు చేరుకున్న సివిల్ సప్లయ్ హమాలీల నిరవధిక సమ్మె**



పరకాల, జనవరి 04, సూర్య న్యూస్, సివిల్ సప్లయ్ హమాలీలకు పెరిగిన ధరల జివో ను వెంటనే విడుదల చే యాలని ఏఐటియ యూసి హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రాజు గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐటియూసి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పరకాలలో సివిల్ సప్లయ్ హ మాలిలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె శిబిరాన్ని శనివారం జక్కు రాజుగౌడ్ సందర్శించి వారికి సంపూర్ణ మద్దతు ప్రకటిం చారు. సివిల్ సప్లయ్ హామాలీలు చేపట్టిన సమ్మె శనివారం నాటికి 4వ రోజుకు చేరుకుంది. ఈ సంద ర్భం గా రాజు గౌడ్ మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి హామాలిల ధరలు పెంచడానికి ప్రభుత్వం అంగికరించింద న్నారు. జిఓను విడుదల చేయకుండా కాలయపాన చేస్తుందని పేర్కొన్నారు. తక్షణమే జిఓను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మచ్చ శంకర్, గడ్డం సురేష్, సందిప్, కృష్ణ, మహేందర్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై తక్షణమే స్పందించండి

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

జఫర్ గడ్, (లింగాల ఘనాపూర్) జనవరి 4 మేజర్ న్యూస్ సూర్య: ప్రజలు అందించే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం లింగాల ఘన్పూర్ పోలీస్ స్టేషన్ ను ఆయన తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ లో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాకు పోలీస్ అధికారులు మొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసుల గౌరవ వందనం చేశారు. ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందికి పోలీస్ శాఖ మంజూరుచేసిన కిట్ ఆర్టికల్స్ ను తనిఖీ చేశారు. స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగి కేసులు, నిందితుల అరెస్ట్, కేసుల దర్యాప్తు వివరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసుల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు. అనంతరం మాట్లాడుతూ ప్రధాన రోడ్డు మార్గంలో రోడ్డు ప్రమాదాల నివారణ కై రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాల్లో హెచ్చరిక సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని, అలాగే దొంగతానాల నిర్వరణకై ప్రత్యేక చర్యలు చేపట్టాలని. కేసుల దర్యాప్తు విషయం అలసత్వం వహించొద్దని,



పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజల అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలి. ఫిర్యాదు వచ్చి వెంటనే స్పందించాలని, ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గాటుగానే పోలీసులు. నీజాయితీ తో పనిచేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ తనిఖీల్లో డీసీపీ రాజమహేంద్రనాయక్, ఘన్పూర్ ఏసీపీ భీం శర్మ , సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,ఎస్.ఐ శ్రవణ్ కుమార్ తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.





# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

**రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి**

**గురుకులాలో పిల్లలకు అందించే ఆహార నాణ్యత పై తనిఖీలు నిర్వహించాలి**

**రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొన్నం ప్రభాకర్**




జనగామ అర్బన్, జనవరి 04, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రంలో రోడ్డు ప్రమా దాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.శనివారం రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని నేడు రొడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల పై వేడుకలను ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పిల్లల్లో రొడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. సంక్రాంతి సెలవుల తర్వాత విద్యార్థులచే ప్రతి జిల్లా , మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని ఆదేశించారు.ఆర్ అండ్ బీ, పంచా యతీ రాజ్ శాఖ తమ పరిధిలో రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు. రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, రొడ్డు భవ నాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని సూచించారు. భారీ తుఫాన్లు, వరదలు, రోగాల వల్ల పోయే ప్రాణాల కంటే ప్రమాదంలోనే అధికంగా ప్రాణాలు కోల్పోతున్నామని, రొడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి పని చేయాలని అన్నారు. రొడ్డు భద్రత ప్రమాణాలను పిల్లల సిలబస్ లో కూడా పెట్టెలా చూస్తామని అన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించని వారి లైసెన్స్ రద్దు చేసి భవిష్యత్తులో జారీ చేసేందుకు వీలు లేకుండా సాఫ్ట్వేర్ రూపొందించేందుకు ప్రయత్నిస్తున్నామని, ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాల కు విస్తృత ప్రచారం ఉండాలని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని తెలిపారు. రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని చెప్పారు. కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించా లని అన్నారు. మహిళల ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాలలో బస్సులు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. రవాణా శాఖ అధికారులు రోడ్డు భద్రత కార్యక్రమాలను ముందుండి నిర్వహించాలని, పాఠశాలలో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని, వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పిల్లలకు అందించే ఆహర నాణ్యతను కలెక్టర్లు , ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని, ఆహర సరఫరా చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని , నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ ఉండవ ద్దని అన్నారు. రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్ మాట్లాడుతూ జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరిగే రొడ్డు ప్రమాదాలలో 75 శాతం డ్రైవర్ తప్పుల వల్ల జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాల్సిన నియమ నిబంధనల పై అవగాహన కల్పించాలని అన్నారు.రోడ్ల పై ప్రమాదాలు జరిగినప్పుడు అంబులెన్స్ ఏ ఆసుపత్రికి తీసుకుని రావాలి ఒక ప్రణాళిక ఉండాలని, దిని పై అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రతి జిల్లా స్థాయిలో ఉన్న రోడ్ సేఫ్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియా గుర్తించాలని, అక్కడ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతి పాఠశాల పరిసరాలలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు చిన్నతనం నుంచి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ఉండాలని తెలిపారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై లోకల్ ఎఫ్.ఎం రేడియో, కేబుల్ చానల్స్ లో టెలికాస్ట్ అయ్యేలా చూడాలని పేర్కొన్నారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రోడ్లు, జాతీయ రహదారుల్లో అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా జిల్లా రవాణా శాఖ అధికారి పర్యవేక్షించాలని సూచించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన



**కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకున్నాం**

**అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**



రేగొండ, జనవరి 04,మేజర్ న్యూస్ (సూర్య): శనివారం మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడు తూ.. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని,ట్యాబ్ ఎంట్రీలను సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు ధాన్యాన్ని సజావుగా విక్రయించేందుకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించామని,కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు.ఈ సందర్భంగా ఇప్పటి వరకు కొనుగోలు చేసిన దాన్యం వివరాలను వెల్లడించారు.

వివరాలు ఇలా:

ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా కొనుగోలు చేసిన మొత్తం ధాన్యం: 70,541 మెట్రిక్ టన్నులని,ధాన్యం విలువ రూ.165.65 కోట్లని,రైతుల సంఖ్య: 13,963 అని తెలిపారు. అలాగే ఇప్పటి వరకు చెల్లించిన బోనస్ ల విలువ రూ.4.37 కోట్లు అని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, సహకార శాఖ అధికారి వాలియానాయక్, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## మొగిలిచర్లలో జరిగే సభను విజయవంతం చేయాలి

**సభ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి**



గీసుగొండ జనవరి4 మేజర్ న్యూస్ (సూ ర్య): మొగిలి చర్ల గ్రామంలో ఆది వారం ఉపముఖ్య మంత్రి భట్టి విక్ర మార్క పర్యటను విజయవంతం చేయాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.శనివారం గీసుగొండ మండలం మొగిలిచర్ల గ్రామంలో సబ్ స్టేషన్ శంఖు స్థాపనకు స్థలం, బహిరంగ సభ ఏర్పాట్ల పనులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు.జనవరి 5వ తేదిన(ఆదివారం )డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మొగిలిచెర్ల గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ కి శంఖు స్థాపన చేయనున్నారని అన్నారు.ఈ సందర్భంగా ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పా ర్కింగ్ స్థలాన్ని, సభకు హాజరయ్యే వారికి ఇబ్బందులు కలగకుండా చేప ట్టాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు.పరకాల నియోజకవర్గ ప్రజా ప్రతి నిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చి ఉప ముఖ్య మంత్రి పర్యటనను విజయవంతం చేయాలన్నారు.కార్యక్రమంలో తహాసిల్దార్ ఎండి రియాజుద్దీన్,నాయకులు కొండేటి కొమరారెడ్డి, దూపాకి సంతోష్, కొమ్ము శ్రీకాంత్,సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# విద్య, వైద్య రంగానికి ప్రభుత్వం పెద్దపీట

## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కలెక్టర్ రాహుల్ శర్మ

## మోడల్ వసతిగృహం విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ



గణపురం, జనవరి 04 మేజర్ న్యూస్ సూర్య:విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రభుత్వం రెండు కళ్లుగా భావించి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్ రాహుల్ శర్మ లు అన్నారు శనివారం గణపురం మండలంలోని బిసి, మోడల్, కెజిబివి పాఠశాలలో విద్యార్థులకు దుప్పట్లు, రగ్గులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున హాస్టల్లో ఉన్న విద్యార్థులు స్నానాలు చేయడానికి ఇబ్బందులు పడుతున్నారని గీజర్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని సంక్షేమ, మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు దుప్పట్లు, రగ్గులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులు చదువుకోవడానికి అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయక ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు. మీ సమస్యలు అన్ని తీరుస్తాం మీరు బాగా చదవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి విద్యాశాఖ అధికారి రాజేందర్ బీసీ సంక్షేమ అధికారి శైలజ గణపురం తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ఎంపీడీవో ఎల్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.





## ఈవీఎం గోదామును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్, జనవరి 04, మేజర్ న్యూస్ సూర్య: ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం జనగామ సమగ్ర జిల్లా కార్యాలయ సముదా యంలో ఉన్న ప్రధాన ఈవీఎం గోదామును శనివారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భద్రతా నమోదు పుస్తకం, సీసీ కెమెరాల పని తీరును పరిశీలించారు. భద్రత ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమం లో ఆర్డిఓ గోపిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నాం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

## రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహనపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్

వరంగల్ ప్రతినిధి జనవరి4 మేజర్ న్యూస్(సూర్య): జిల్లాలో ప్రజలకు రహదారి భద్రతపై అవగాహన కల్పించి ప్రమాదాలను తగ్గించి, ప్రజల ప్రాణాలను కాపాడుటకు చర్యలు తీసుకొంటున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.రహదారి భద్రత మాసోత్సవాల సమర్ధ నిర్వహణకు కమిటీలు ఏర్పాటు చేసి ప్రణాళిక బద్దంగా రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పిస్తూ,మనిషిలో సత్ప్రవర్తన, భయం రెండు అంశాల ద్వారా రహదారి భద్రత చర్యలు అమలు చేస్తామని కలెక్టర్ వివరించారు. శనివారం మంత్రి హైదరాబాద్ నుంచి రోడ్లు,భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని,దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కార్యక్రమాలు ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పిల్లల్లో రోడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత ప్రతి జిల్లా,మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు.ఆర్ అండ్ బీ,పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రోడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు.రవాణా శాఖ,




పోలీస్ శాఖ,విద్యాశాఖ, రోడ్డు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి పని చేయాలని అన్నారు.హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని అన్నారు.మహిళల ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాలలో బస్సులు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని, వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు అందించే ఆహార నాణ్యతను కలెక్టర్లు, ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని,కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని , నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ ఉండవద్దని అన్నారు.

## రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్ మాట్లాడుతూ

జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరిగే రోడ్డు ప్రమాదాలలో 75 శాతం డ్రైవర్ తప్పుల వల్ల జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలు, పాటించాల్సిన నియమ నిబంధనలపై అవగాహన కల్పించాలని అన్నారు.రోడ్లపై ప్రమాదాలు జరిగినప్పుడు అంబులెన్స్ ఏ ఆసుపత్రికి తీసుకుని రావాలి ఒక ప్రణాళిక ఉండాలని,దీనిపై అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు.ప్రతి జిల్లా స్థాయిలో ఉన్న రోడ్డు సేఫ్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియా గుర్తించాలని, అక్కడ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.ప్రతి పాఠశాల పరిసరాలలో ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై లోకల్ ఎఫ్ఎం రేడియో, కేబుల్ చానల్స్ లో టెలికాస్ట్ అయ్యేలా చూడాలని అన్నారు.రోడ్లు భవనాల శాఖ,పంచాయతీ రోడ్లు, జాతీయ రహదారుల్లో అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా జిల్లా రవాణా శాఖ అధికారి పర్యవేక్షించాలని సూచించారు.ఈ వీడియో సమావేశంలో జిల్లా రవాణా అధికారి లక్ష్మీ సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎంజీఎం పాఠశాలలో ఘనంగా వెజిటబుల్స్ డే




గణపురం రూరల్ జనవరి 04 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని చెల్పూర్ ఎంజీఎం పాఠశాలలో శనివారం వెజిటేబుల్స్ డే ఘనంగా నిర్వహించారు. స్థానిక, ప్రాంతీయ శాఖాహార అభ్యాసాల యొక్క వాంఛనీయత ప్రయోజనాలను ప్రోత్సహించడానికి పాఠశాలల్లో వెజిటబుల్స్ డే నిర్వహిస్తారు. అందులో భాగంగా ఎంజీఎం హైస్కూల్ లో కూరగాయల పోషక విలువల గురించి రైమ్స్, స్పీచ్, వెజిటబుల్ వేషధారణలు టేబుల్ పై ఉంచిన వివిధ రకాల కూరగాయల రంగు,ఆకారం, గుర్తింపు వంటి పలు కార్యక్రమాలు విద్యార్థులచే చేయించారు. ప్రీ ప్రైమరీ టీచర్లు శాఖాహారం యొక్క ప్రాముఖ్యతను రైతుల నుండి లభించే వివిధ రకాల కూరగాయలు తినడం వల్ల రోగనిరోధక శక్తితో పాటు ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఎలా సహాయపడతాయో తెలుసుకోవడానికి ఇది ఫలవంతమైన రోజుగా భావించాలి అని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్, పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపాల్ మధుకర్, ప్రీ




ప్రైమరీ టీచర్లు లక్ష్మి ,శ్రీలత,ఝూన్సీ, హీన,మౌనిక,శ్వేత,వనజ దివ్య,శ్రావణి ,దీప్తి ఉషశ్రీ తో పాటు మిగతా ఉపాధ్యాయ బృందం పాల్గొంటున్నారు.

# రాణా లో రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన సదస్సు

### మీ కోసం మీ మీద ఆధారపడ్డ కుటుంబాల కోసం నియమాలు తప్పక పాటించండి

### రేగొండ ఎస్ఐ సందీప్ కుమార్

రేగొండ, జనవరి 04,మేజర్ న్యూస్ (సూర్య): రాణాలో శనివారం ఎస్ఐ సందీప్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని డ్రైవర్స్ కి రోడ్డు ప్రమాదాల నివారణ పై అవగాహన సదస్సు కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై





మాట్లాడుతూ... డ్రైవర్లు వాహనాలను సరియైన కండిషన్లో ఉంచుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, సీట్ బెల్ట్ తప్పకుండా ధరించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పకుండా ధరించాలన్నారు. అలాగే డ్రైవర్లు తమ వాహనాల్లో పరిమితిని మించి ప్రయాణికులను ఎక్కించరాదని, డ్రైవింగ్ చేసేటప్పుడు మొబైల్ ఫోన్ మాట్లాడుతూ నడపరాదని సూచించారు. ముఖ్యంగా పై సూచనలు పోలీసుల ఒత్తిడి వల్ల కాకుండా,మీ కోసం మీ మీద ఆధారపడ్డ కుటుంబాల కోసం తప్పకుండా పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డబ్ల్యూపిఎస్ఐ దివ్య, ఏఎస్ఐ రవీందర్ రెడ్డి, కానిస్టేబుల్స్ రమేష్, శ్రీశైలం, పోలీస్ సిబ్బంది,డ్రైవర్లు పాల్గొన్నారు.

## గీసుగొండ జాతర పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే రేవూరి

గీసుగొండ జనవరి 4 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని ప్రసిద్ధమైన గీసుగొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర బ్రహ్మోత్సవాలు ఈనెల 11 నుంచి 15 వరకు జరగనున్న సందర్భంగా జాతరకు సంబంధించిన గోడపత్రికలను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆవిష్కరించారు.కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధి చాడ కొమురా రెడ్డి, దేవస్థాన కమిటీ చైర్మన్ ఏనుగుల సాంబరెడ్డి,వైస్ చైర్మన్ చాడ సంజీవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్,మాజీ ఎంపీపీ భీమగానీ సౌజన్య,ప్రొఫెసర్ గాదేయాకర్,కొమ్ము శ్రీకాంత్, గోపాల్, దౌడు ప్రవీణ్, జావిద్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





## న్యాయమైన సమస్యలను పరిష్కరించాలి

చిట్యాల, జనవరి 4 మేజర్ న్యూస్: సివిల్ సప్లై హమాలీ కార్మికుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నేరెళ్ల ఓదెలు, మండల అధ్యక్షులు దొడ్డే శంకర్ లు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సివిల్ సప్లై గోదాం వద్ద రిలే నిరాహార దీక్షలు చేస్తున్న హమాలీ కార్మికులకు వారు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హమాలీ కార్మికుల న్యాయమైన డిమాండ్స్ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెంచిన హమాలి రేట్ల జీవోను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం అధ్యక్షులు సరిగొమ్ముల సురేష్, బండారి మధు, కట్కూరి కుమార్, ఆరెపల్లి సమ్మయ్య, గుర్రం నర్సయ్య, ఆరేపల్లి ఎల్లయ్య, మొలుగురి ఐలయ్య, రాజేందర్, జన్నె సుమన్, ఆరెపల్లి వినోద, కట్కూరి శ్రీనివాస్, ఆరెపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జి.టీ.ఎ క్యాలెండర్ ఆవిష్కరించిన డీఈఓ జ్ఞానేశ్వర్



వరంగల్ జనవరి 4 మేజర్ న్యూస్ (సూర్య)జి.టీ.ఎ వరంగల్ జిల్లా టేబుల్ క్యాలెండర్ ను జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి ప్రకాష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పబ్బోజు వీరాచారి,గౌరవ అధ్యక్షులు బుచ్చి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గం రవి,మహిళా అధ్యక్షురాలు,అరుణ,కోశాధికారి దుబ్బాక రాములు,వరంగల్ మండల అధ్యక్షులు ఆకోజు కిరణ్,ప్రధాన కార్యదర్శి భరత్ అశోక్,ఖిల్లా వరంగల్ మండల అధ్యక్షులు కుర్సపెల్లి బిక్షపతి, ఖిల్లా వరంగల్ మండలం ప్రధాన కార్యదర్శి దొంతి రఘు,కోశాధికారి సముద్రాల రాజు,సభ్యులు గుడిమల్ల వెంకటేశ్వర్లు,సుదర్శన్ ,స్టాలిన్,శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ



చిట్యాల, జనవరి 4 మేజర్ న్యూస్: మండలంలోని నవాబుపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను శనివారం భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. గ్రామానికి చెందిన తిప్పని అశోక్ మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యం, నాలుగువేల ఆర్థిక సహాయం అందజేశారు. ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు చెక్క సాంబయ్య మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 4 వేలు అందజేశారు. అదే గ్రామానికి చెందిన ఎండి సన్నీ ప్రమాదవశాత్తు గాయపడి ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంటి వద్ద ఉంటున్న ఆమెను పరామర్శించి రూ. 4 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ , కార్యక్రమంలో నాయకులు పిట్ట సురేష్, సాద రాజు, హైమత్ పాషా, వలబోజు నరేష్, పప్పు, శీను, రఫీ, ఇసంపెల్లి రాములు, దేవునూరి మ నోహర్, సాదా రాజేష్, ఎలుకటి రాజు, చేరిపెల్లి దేవేందర్, చింతనిప్పుల ఏశ్వంత్, చెక్క శ్రీనివాస్, సాద రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# పారా లీగల్ వాలంటీర్ల
# రెండు రోజుల శిక్షణ కార్యక్రమం




వరంగల్ లీగల్ :జనవరి 4: మేజర్ న్యూస్ (సూర్య): పారా లీగల్ వాలంటీర్లు, పానెల్ న్యాయవాదులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని శనివారం ఇక్కడి న్యాయ సేవా సంస్థ భవనంలో ప్రారంభించారు. వరంగల్ ,హనుమకొండ జిల్లాల న్యాయ సేవా సంస్థల కార్యదర్శులు ఎం.సాయి కుమార్, క్షమ దేశ్ పాండే అధ్యక్షతన ప్రారంభించిన శిక్షణ కార్యక్రమంలో మొదటిరోజు ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా ఇన్చార్జి ప్రధాన న్యాయమూర్తి,మొదటి అదనపు జిల్లా జడ్జి బి అపర్ణ దేవి హాజరయ్యారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (మానసిక అనారోగ్యం, మేధో వైకల్యాలున్న వ్యక్తులకు చట్టపరమైన సేవలు) పథకం, 2024 పై నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో న్యాయమూర్తి మాట్లాడుతూ న్యాయ సేవా సంస్థల ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు ప్రజలకు న్యాయ సేవాధికార సంస్థలకు వారధిగా నడుచుకోవాలని, న్యాయ సేవాధికార సంస్థల విధులను, లక్ష్యాలను ప్రజలకు తెలియజెప్పి, ఏ పౌరుడూ న్యాయాన్ని కోల్పోకుండా బాధ్యత తీసుకోవాలని తెలిపారు. మానసిక అనారోగ్యం, మేధో వైకల్యం ఉన్న వ్యక్తులకు చట్టపరమైన సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్యానల్ లాయర్లు, పారా లీగల్ వాలంటీర్లు వాటిని క్షుణ్ణంగా తెలుసుకొని ప్రజలకు ఉపయోగపడే విధంగా,తోడ్పాటు అందించాలని అన్నారు. అనంతరం వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యం.సాయి కుమార్



నాల్సా పథకం యొక్క విధి విధానాలను, దీనిలో భాగంగా సంబంధికులు నిర్వర్తించాల్సిన విధులను వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో వరంగల్ , హనుమకొండ జిల్లాల న్యాయ సేవా సంస్థల లీగల్ ఎయిడ్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశిత గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయండి



### బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే
### వివిధ విభాగాల ఉన్నతాధికారుల తో సమీక్షా

వరంగల్ ప్రతినిధి జనవరి4 మేజర్ న్యూస్ ( సూర్య): నిర్దేశిత గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అన్నారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయం లో వివిధ విభాగాల ఉన్నతాధికారుల తో కమిషనర్ సమీక్షించి సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ ఐసిసిసి కి సంబంధించి జీ ఐ ఎస్ మ్యాపింగ్ పనితీరు పరిశీలించాలని ఇందులో అన్ని కంపోనెంట్స్ పనిచేసేలా స్మార్ట్ సిటీ ప్రతినిధులు నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు.స్మార్ట్ సిటీ పథకం లో భాగం గా భద్రకాళి బండ్ పనులు వేగవంతంగా పూర్తి చేసేలా చూడాలని ఆదేశించారు.ప్రతి రోజూ స్మార్ట్ అభివృద్ధి పనులను తాను క్షేత్ర స్థాయి లో పరిశీలించడం జరుగుతుందని, ఇందుకోసం ప్రణాళిక లు సిద్ధం చేయాలని, బల్దియా వ్యాప్తం గా అభివృద్ధి పనుల స్థితి గతులను ఎస్ ఈ నీ అడిగి తెలుసుకొని గడువు లోగా పూర్తి చేయాలన్నారు.వీధి దీపాల నిర్వహణ, వాహన మరమ్మతు స్థితి గతులను ఈ ఈ ని అడిగి తెలుసుకున్నారు.లక్ష్మిపురం లో నిర్మితమవుతున్న వెజ్-నాన్ వెజ్ మార్కెట్ పనుల పురోగతి నీ సమీక్షించారు.పోలీసు కమిషనరేట్ కార్యాలయం నుండి ఏం జీ ఏం వరకు ఆక్రమణల తొలగింపు,రోడ్ల విస్తరణ పనులను ఇన్చార్జి సి పి నీ అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య నిర్వహణ లో తడి పొడి చెత్త వ్యర్థాలను గృహాల నుండి విడి గా అందించేలా ప్రోత్సహించాలని తెలిపారు.బల్దియా పరిధి లోని వివిధ పార్క్ లలో దెబ్బతిన్న ఆట జిమ్ పరికరాలకు మరమత్తులు చేయించడం తో, లైటింగ్ ఏర్పాటు చేస్తూ పార్కు లకు పూర్వ వైభవం తీసుకురావాలని సూచించారు. ఇందిర మహిళా శక్తి పథకం లో భాగంగా ఎస్ హెచ్ జీ బృందాలకు మహిళా శక్తి ఎంబ్రాయిడరీ యూనిట్ల ఏర్పాటు కు సహకరించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నగరం లో ప్రతిష్టాత్మకం గా చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యూ జీ డి)కి సంబంధించిన డిటైల్ ప్రాజెక్టు రిపోర్టు(డి పి ఆర్) నవీకరణ పురోగతి గురించి ఎస్ ఈ ని కమిషనర్ అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర,సిఎంహెచ్ఓ డా. రాజారెడ్డి,ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, హెచ్ ఓ లు లక్ష్మారెడ్డి,రమేష్ డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి,ఈ ఈ లు శ్రీనివాస్, మహేందర్,ఏ సి పి ఎర్షాద్ స్మార్ట్ సిటీ పి ఎం సి భాస్కర్ రెడ్డి శ్రీనివాస రాజు తదితరులు పాల్గొన్నారు.



## కాంట్రాక్ట్ ఉద్యోగుల
## సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తా
### కేజీబీవీ ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే గండ్ర

చిట్యాల, జనవరి 4 మేజర్ న్యూస్: కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో విద్యార్థుల కు దుప్పట్లు పంపిణీ కార్యక్రమానికి వచ్చిన సందర్భంగా కాంట్రాక్టు ఉద్యోగులు స్పెషల్ ఆఫీసర్ సుమలత, ఉపాధ్యాయులు ఎస్ కె హసీనా, ఉమా, మీనా సబిత, కర్ణ శ్రీ, సిబ్బంది తమకు పే స్కేలు, రెగ్యులర్, హెల్త్ కార్డులతో పాటు శ్రమకు తగ్గ వేతనాలు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ సత్య నారాయణరావు మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రితో ఈ నెల 10న కలిసి మాట్లాడి, మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సమస్యలపై అవగాహన ఉందని రాష్ట్ర ప్రభుత్వం, ఆర్థిక భారంతో ఉందని, త్వరలోనే మీ ఉద్యోగుల సమ స్యలు మొదటి ప్రాధాన్యత లిస్టులో పరిష్కారం అవుతుందని ఎమ్మెల్యే తెలిపారు.

## మైనర్లు వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావద్దు
### ఎస్ఐ జక్కుల పరమేష్



శాయంపేట, జనవరి 4, ( సూర్య న్యూస్) : మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వవద్దని, మైనర్లువాహనాలు నడుపవద్దని శాయంపేట ఎస్సై జక్కుల పరమేష్ సూచించారు. మండలంలోని నేడుపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎస్సై పరమేష్ పాల్గొని మాట్లాడారు. మైనర్లు వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్, త్రిపుల్ రైడింగ్, మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు. ప్రతి ఒక్కరు హెల్మెంట్ ధరించి వాహనాలు నడుపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పరీక్ష ప్యాడ్లు పెన్నులు అందజేత



మంగపేట, జనవరి 4, సూర్య(మేజర్ న్యూస్):మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు జవంగుల రవీందర్ తన తండ్రి మాజీ సర్పంచ్ జవంగుల చంద్రశేఖర్ జ్ఞాపకార్థంగా 40 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు, పెన్సిల్లు పంపిణీ చేయగా ముఖ్య అతిథిగా ఎంఈఓ మేనక హాజరై విద్యార్థులకు అందజేశారు. అనంతరం ఎంఈఓ మేనక మాట్లాడుతూ పదవ తరగతి పరీక్ష తేదీలు వచ్చిన నేపథ్యంలో సమయం వృధా చేయకుండా కష్టపడి చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించడమే



## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

పరకాల ,జనవరి 04, మేజర్ న్యూస్ సూర్య: పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి  అన్నారు. శనివారం పరకాల పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలో 148 మంది అర్హులైన లబ్ధిదారులకు  కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ ద్వారా 1కోటి 48 లక్షల 17 వేల 168 రూపాయల చెక్కులను 122 మంది లబ్ధిదారులకు అదేవిధంగా సీఎంఆర్ఎఫ్ 36లక్షల 55వేల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి  పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఎల్ఓసిల ద్వారా ముఖ్యమంత్రి  సహాయనిధి నుండి 64 మంది లబ్ధిదారులకు 1 కోటి 21 లక్షల 91 వేల రూపాయలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ ద్వారా 1483 మంది లబ్ధిదారులకు 14 కోట్ల 84 లక్షల 72 వేల 28 రూపాయల చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను  కల్పించుటకు వారికి స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ఇప్పించి జాబ్ మేళాను అతి త్వరలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.





కాకతీయ టెక్స్టైల్ పార్కులో కొత్త కంపెనీలు తీసుక రావడానికి ముఖ్యమంత్రి ఆయా కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారని చెప్పారు. త్వరలోనే కొత్త కంపెనీలు రాబోతున్నాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు కనీసం సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్  వాటిని కూడా మంజూరు చేశామని అన్నారు. నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని,ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని తెలిపారు. బి ఆర్ ఎస్ నాయకులు చేస్తున్న అసత్యపు ప్రచారాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. గత 10 సంవత్సరాల బి ఆర్ఎస్ పాలనలో తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రముగా మార్చారని తెలిపారు. నిరుపేదలకు అందించాల్సిన కళ్యాణ లక్ష్మి పథకం,సీఎంఆర్ఎఫ్ లో  బీఆర్ఎస్ నాయకులు అవినీతికి పాల్పడినారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం  ఏర్పడ్డాక పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి  సహాయంతో పార్టీలకు అతీతంగా పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. సమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడి



పరకాల, జనవరి 04, మేజర్ న్యూస్ సూర్య: పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి  అన్నారు.శనివారం పరకాల పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి  పరిశీలించారు.అనంతరం నూతన ఆసుపత్రి పరిసర ప్రాంతాలను,రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల కోసం అన్ని వసతులతో కూడిన వైద్యం ప్రతి నిరుపేదకు అందాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.గత ప్రభుత్వ పాలకులు శంకుస్థాపనలు, ప్రచారాలకే పరిమితమయ్యారని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని  ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్న కడియం, కాంగ్రెస్ ప్రభుత్వం

జఫర్ గడ్, జనవరి 4 మేజర్ న్యూస్ సూర్య: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం కాలంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి నాయకత్వంలో నియోజకవర్గంలో 1000కోట్ల రూపాయల అభివృద్ధి పనులు ప్రారంభించినట్లు జనగామ జిల్లా కిసాన్ సెల్ కోఆర్డినేటర్ పోరెడ్డి సత్యనారాయణ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఉప్పుగల్ గ్రామంలో విలేకరుల సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ  బి ఆర్ ఎస్  పార్టీ గత 10 సంవత్సల కాలంలో  ఇచ్చిన హామీలు డబల్ బెడ్ రూమ్ అని,దళిత బందు అని రైతు రుణమాఫీ అని,దళితులకు మూడు ఎకరల భూమి,దళిత బందు అని నెరవేర్చలేని నాయకులు నేడు కడియం శ్రీ అనే విమర్శిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం  పాలనలో వచ్చిన సంవత్సర కాల పరిపాలనలో  రైతులకు 25 వేల కోట్ల రూపాయల రైతు రుణమాఫీ చేసిన కాంగ్రెస్ పార్టీ. వెయ్యి కోట్లు రూపాయల అభివృద్ధి పనులకై స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గనికి మంజూరు మంజూరు అయినవని, మండలంలో ఉప్పుగల్ గ్రామానికి  సి సి రోడ్ పనులకై 25లక్షల రూపాయల,మసిరెడ్డి గూడెం గ్రామానికి 12లక్షల రూపాయల అంగన్వాడీ భవనానికి  మంజూరు,మసిరెడ్డి గూడెం లో 10లక్షల రూపాయలతో సి సి రోడ్డు పనులకై కేటాయించడం జరిగిందని అన్నరు.అదేవిదంగా ఉప్పుగల్ గ్రామంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వ కాలం లో ఉప్పుగల్ గ్రామ పంచాయతీ పనులు పూర్తి కాకపోవటంతో గ్రామపంచాయతీ  పనులు పూర్తి చేయటానికై గ్రామానికి 15 లక్షల రూపాయలు కడియం శ్రీహరి కేటాయించడం జరిగిందని అన్నారు, ఉప్పుగల్ గ్రామం లో అంగన్వాడీ కేంద్రనికి 12లక్షలు కేటాయించడం జరిగిందని.ఉప్పుగల్ గ్రామం నుంచి మసిరెడ్డి గూడెం



వెళ్ళటానికి ఫార్మషన్ రోడ్ కొరకు 20లక్షల రూపాయలు,  ఉప్పుగల్ గ్రామం లో ఉన్నటువంటి గాంధీ, అంబేద్కర్ విగ్రహాలను దాదాపు 10 సంవత్సరాలుగా విగ్రహావిష్కరణ చేయలేని దద్దమ్మలు నేడు అభివృద్ధి పనుల చేయలేదు అనడం సిగ్గు చేటు అని అన్నారు.స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ  ఎమ్మెల్యే కడియం అభివృద్ధి పనులు  చేపడుతుంటే జీర్ణించుకోలేక పోతున్నారు బి ఆర్ ఎస్ నాయకులు.నాడు గ్రామం అభివృద్ధి చేయని నాయకులు నేడు అభివృద్ధి చేస్తుంటే ఓర్చుకోలేక పోతున్న బిఆర్ ఎస్ నాయకులు. ఈ కార్యక్రమంలో జూ మాజీ వైస్ ఎం పి పి కొడారి కనకయ్యా కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు లెంకలా రాజు, ఎస్ సి సెల్ మండల అధ్యక్షులు గంగాధరి యాదగిరి, మండల నాయకులు కొడారి సాంబరాజు, న్యాయం జయపాల్ రెడ్డి,వడ్లకొండ మధు,గాదెపాక ఆగయ్య,బత్తిని లక్ష్మినారాయణ, తిప్పరపు రాకేష్, తదితరులు పాల్గొన్నారు.



## విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేయాలి

### జిల్లా సంక్షేమ అధికారిని కూచన శిరీష

ములుగు, సూర్యప్రతినిధి జనవరి 4 (మేజర్ న్యూస్) : ఐసిడిఎస్ సిబ్బంది అందరూ క్షేత్రస్థాయిలో అంకితభావంతో పనిచేసి లబ్ధిదారులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా సంక్షేమ అధికారిని కూచన శిరీష అన్నారు. జిల్లా కేంద్రంలోని సంక్షేమ శాఖ కార్యాలయంలో శనివారం 4 ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అన్ని సెక్టర్ల సూపర్వైజర్లు, కార్యాలయ సిబ్బంది, పోషణ్ అభియాన్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత నెల సమీక్ష సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు స్థితిగతులను పరిశీలించారు. అనంతరం సంక్షేమ అధికారిని శిరీష మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో ఐసిడిఎస్ సేవలను మరింత పటిష్టంగా అమలు చేయడంపై మహిళా అభివృద్ధి స్త్రీ శ్రీ సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క రాష్ట్రస్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహించాలని తెలిపారు. ఐసిడిఎస్ ద్వారా ఎలాంటి లోటుపాట్లు లేకుండా లబ్ధిదారులకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు, మూడు నుండి ఆరు సంవత్సరాల లోపు వయసున్న పిల్లలు ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రానికి హాజరయ్యేలా చూడాలని, నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, కార్పొరేట్ దీటుగా సేవలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని సెక్టార్ల సూపర్వైజర్లు, కార్యాలయ సిబ్బంది, ఐటీ వింగ్ జిల్లా కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

మంగపేట, జనవరి 4, సూర్య(మేజర్ న్యూస్): మండలంలోని రాజుపేట జడ్పీహెచ్ ఎస్ పాఠశాల విద్యార్థులకు జనగామ జిల్లాకు చెందిన ఉపాధ్యాయులు బెజ్జం సునీల్ కుమార్ తమ తల్లిదండ్రులు బెజ్జం రాజ మౌళి -వేదమనణి దంపతుల జ్ఞాపకార్థంగా సుమారు 25 వేల రూపాయల విలువ గల ప్లేట్లు పంపిణీ నిర్వహించగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ హాజరై విద్యా ర్థులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలలోని సుమారు 240 మంది విద్యార్థులకు ప్లేట్లు అందించడం పట్ల హర్షం వ్యక్తం చేసి, బెజ్జంకి సునీల్ కుమార్ కి మరియు పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేయడానికి సహకరించిన సీనియర్ ఉపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్పర్సన్ ఎర్రం సుమతి, గడ్డం శ్రీనివాస్, మద్దెల నాగమణి, శివ నాగేంద్ర ప్రసాద్, శనిగరపు జమున, అనుమ పావని, భూక్య మహాదేవి, దాట్ల పద్మ, వజ్జ సుజాత, డి ప్రవీణ్ కుమార్, గుండారపు శ్రీనివాస్, అల్లం శ్రీనివాస్, కే పోషన్న, బరిగల రాజన్న, చీపురు రామారావు, కారం గణేష్, రసమల సురేందర్, టి ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



## పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ

చిట్యాల, జనవరి 4 మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర స్పెషల్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ మండల శాఖ క్యాలెండర్ ను శనివారం మండల విద్యాశాఖాధికారి కోడెపాక రఘుపతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్య లకు పరిష్కారం చూపే సంఘం అని, సమస్యల సాధనపై రాష్ట్ర ప్రభుత్వానికి ఒక సంధానకర్తగా ఉండి సమస్యల సాధనపై పరిష్కార మార్గం చూపిస్తుందన్నారు. అనంతరం మండలంలోని చల్లగరిగ, జూకల్ చిట్యాల, జడలపేట, నైన్ పాక ఉన్నత పాఠశాలలతో పాటు పలు ప్రాథమిక పాఠశాలలో నూతన క్యాలెండర్లను ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఝాన్సీ రెడ్డి, కృష్ణ, వాసంతి, ఊర్మిళారెడ్డి, మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు బండి శ్రీనివాస్, సూదం సాంబమూర్తి, సాంబారు రామనారాయణ, కూచనపల్లి శ్రీనివాస్, గోవింద సత్యనారాయణ, రహీం పాషా, మోరిశెట్టి సుజాత, లింగయ్య, సదానందం మధు, విజయశాంతి, బండి ప్రసాద్, గాజర్ల శ్రీనివాస్, స్వరూప రాణి, పల్లవి, పావని తదితరులు పాల్గొన్నారు.




# 50% శాతం సబ్సిడీ పై జీవన ఎరువు( పి.ఎస్.బి)

### సాగు ఖర్చు తక్కువ..పంటకు లాభం

### అన్ని పంటలకు అనుకూలం

### గీసుగొండ మండల వ్యవసాధికారి - హరి ప్రసాద్ బాబు

గీసుగొండ జనవరి 4 మేజర్ న్యూస్ (సూర్య):నేలలోని భాస్వరాన్ని కరిగించి మొక్కలకు అందించే పీ.ఎస్.బి 50% సబ్సిడీపై గీసుగొండ వ్యవసాయ శాఖ కార్యాలయం లో రైతుల సరఫరాకు సిద్ధం ఉందని మండల వ్యవసాయాధికారి హరిప్రసాద్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఆహార భద్రత మిషన్ స్కీం క్రింద 50 శాతం రాయితీపై అర్హులైన వరి, పప్పు ధాన్యాలతో పాటు మొక్కజొన్న సాగు చేస్తున్న రైతులకోసం మండలానికి ఫాస్ఫరస్ సాల్యుబుల్ బ్యాక్టీరియా(పి.ఎస్.బి) మొత్తం 1150 కిలోలు పంపిణీ కి సిద్ధంగా ఉందన్నారు.ఇది భాస్వరాన్ని కరిగించే జీవన ఎరువు.భూమిలో ఉన్న భాస్వరాన్ని మొక్కకు అందుబాటులోకి రావడానికి ఉపయోగపడుతుందని,భాస్వరం ఎరువులపై 25-30% సాగు ఖర్చు తగ్గుతుందని పేర్కొన్నారు.నేల భౌతిక లక్షణాలు పునరుద్ధరించబడి నేలసారము పెరుగుటకు ఉపయోగపడు తుందని.ఇది అన్ని పంటలకు కూడా ఉపయోగించవచ్చుకోవచ్చని అన్నారు. జీవన ఎరువును విత్తన శుద్ధికి,నేలలలో మాగిన పశువుల ఎరువు లతో లేదా వర్మీ కంపోస్ట్ తో కల్పి వాడవచ్చుని,ఇది వాడినప్పుడు నేలలో పదను ఉండాలని లేదా నీరు పెట్టాలని సూచించారు. ఇది వేసిన తర్వాత వారం రోజుల వరకు రసాయనిక ఎరువులు వాడకూడదని, ఈ జీవన ఎరువు కావలసిన రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి ని సంప్రదించి పొందాలని తెలిపారు. ఒక కేజీ ప్యాకెట్ ధర 40/-రూపాయలు ఉండగా 50 శాతం రాయితీతో 20 రూపాయలకు లభిస్తుందని,రెండు కిలోల జీవన ఎరువును 50 కిలోల కుళ్ళిన పశువుల ఎరువుతో లేదా వర్మి కంపోస్టుతో కలిపి ఒక ఎకరం పొలములో నాటుకునే లేదా విత్తుకునే సమయంలో లేదా పంట నాటిన తర్వాత నేలలో వేసి నీటి



తడి ఇవ్వాలని పేర్కొన్నారు.ఇది భూమిలో ఉన్న కరుగని భాస్వరమును ృకరిగించి మొక్కకు అందుబాటులోకి తీసుకురావడానికి దోహదపడుతుందని, దీనివలన ఎరువులపై పెట్టుబడి ఖర్చు తగ్గించుకొవచ్చని,వరంగల్ జిల్లాలోని నేలలో భాస్వరము నిలువలు చాలా ఎక్కువగా కరుగని స్థితిలో ఉండడం వలన సూక్ష్మ పోషకాలగు జింకు, ఇనుము మొదలగునవి మొక్కలకు అందుబాటులోకి రాకుండా చాలా నష్టం కలిగిస్తున్నయని తెలిపారు.ఈ జీవన ఎరువులు ఉపయోగించడం వలన చాల మేలు జరుగుతుందని,రైతులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని (పి.ఎస్. బి) ని విరివిగా పంట పొలాల్లో వాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ మోహన్ రెడ్డి, మాజీ చైర్మన్ తిరుపతి రెడ్డి, ఆరోగ్య రెడ్డి రైతులు పాల్గొన్నారు.వీరితో పాటు ఎలుకుర్తి క్లస్టర్ ఏఈఓ స్మిత తో పాటు ఏఈఓలు సంపత్ (మొగిలిచర్ల), రజిని(గీసుగొండ), కావ్య (ధర్మారం), అఖిల(విశ్వనాధపురం) పాల్గొన్నారు.

## సిఎం మాటలను ఖండిస్తూ మానుకోట జిల్లాలో సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల మానవహారం









మహబూబాబాద్ టౌన్, జనవరి 04, మేజర్ న్యూస్(సూర్య):సమగ్ర శిక్ష ఉద్యోగులు రెగ్యులర్ చేయడం అది సెంట్రల్ స్కూల్ అని చెప్పడం జరిగింది దాన్ని ఖండిస్తూ మానుకోట జిల్లాలో సమగ్ర శిక్ష ఉద్యోగులు జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో మహా మానవహారం నిర్వహించారు వీరన్న మాట్లాడుతూ గతంలో నేను సమ్మె చేస్తున్న క్రమంలో మీ సమగ్ర శిక్ష ఉద్యోగుల యొక్క సమస్యలు తెలుసు నాకు తెలుసు నీ ఉద్యోగస్తుల మీద నాకు సరైన అవగాహన ఉంది అని చెప్పారు అని మాట్లాడిన గౌరవ సీఎం శనివారం మాట మార్చి ఇది సెంట్రల్ స్కీమ్ ఎప్పుడు చేయడం కాదు చట్టపరమైన అడ్డంకులు వస్తాయి అని చెప్పారు రిజర్వేషన్ చేయడం చట్టపరంగా కష్టమైతే పే స్కేల్ ఇవ్వండి ఈ కార్యక్రమంలో కేజీబీవీల ప్రధాన అధికారులు సరస్వతి సుమలత మున్ని మరియు వివిధ విభాగాల సమగ్ర శిక్ష ఉద్యోగులు భాస్కరరావు నవీన్ ఉదయ్ అనిల్ నారాయణ సైదులు సుధాకర్ గణేష్ రాజశ్రీ సుల్తానా కరుణ సబిత తదితరులు పాల్గొన్నారు

# నిజాం సర్కార్ గుండెల్లో సింహ స్వప్నం కొమరం భీమ్







### -ఎమ్మెల్యే డా.మురళీ నాయక్

మహబూబాబాద్ టౌన్, జనవరి 04, మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో కొమరం భీమ్ విగ్రహాన్ని ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అడవిని జీవనోపాధిగా చేసుకొన్న కొమరం భీమ్ నిజాంలను ఎదురించాడని తెలిపారు. నిజాం సైనికులకు వ్యతిరేకంగా ఆయుధాలతో పోరాటం చేశాడన్నారు. పశువుల కాపర్లపై విధించిన సుంకానికి వ్యతిరేకంగా ఉద్యమించాడని.. జల్ జంగల్ జమీన్(భూమి,అడవి, నీరు మాదే) అనే నినాదంతో ఉద్యమించి వీరమరణం పొందాడని కొనియాడారు. కొమరం భీమ్ ఆదివాసీ ఆత్మగౌరవ ప్రతీక అని అన్నారు. బ్రిటిష్ చట్టాలకు వ్యతిరేకంగా బిర్సాముండా, సంతాల్లు, తిరుగుబాటు చేశారన్నారు. ఆదివాసీల క్షేమం కోసం చివరి వరకు పోరాడని గొప్ప యోధుడని ప్రశంసించారు.తమ అస్తిత్వం కోసం ఆదివాసీలు నేటికీ అలుపెరుగని పోరాటాలు చేస్తున్నారన్నారు.

అయినప్పటికీ ఆదివాసీ భూరక్షణ చట్టం 1/70 అమలు చేయడం లేదని వాపోయారు. అదిలాబాద్ లో నివసిస్తున్న గోండు తెగకు సంబంధించిన ప్రధాన్, తోటి, మన్నె, కోయ తెగలే కాకుండా నాయక్ పోడ్, ఆంధ్ ఇతర ఆదివాసీ తెగలు ప్రస్తుతం మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. బాబేఝరి లోద్దుల్లో పన్నెండు గూడేలపై రాజ్యాధికారం కోసం తుడుం మోగించిన కొమురం భీం వారసత్వం నేటికీ దండకారణ్యంలో కొనసాగుతున్నదని అన్నారు.కాబట్టి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సలిపిన గార్లగడ్డపై కొమరం భీమ్ స్ఫూర్తిదాయక ఉద్యమ పోరాటాలకు చిహ్నం కొమరం భీమ్ విగ్రహం ఆవిష్కరణ అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, వార్డ్ కౌన్సిలర్లు, జిల్లా నాయకులు, వివిధ కుల సంఘాలు, అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద ఆశయ సాధనకు యువకులు కృషి చేయాలి.. ఎమ్మెల్యే డా.మురళీ నాయక్





### స్వామి వివేకానందుని విగ్రహావిష్కరణ మహోత్సవ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా హాజరైన మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్

మహబూబాబాద్ టౌన్, జనవరి 04, మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో స్వామి వివేకానందుని విగ్రహావిష్కరణ మహోత్సవ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా హాజరైన మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, యువతకు స్ఫూర్తిదాయకులు, మార్గదర్శకులు స్వామీ వివేకానంద అని,వివేకానందుని జీవితం తాను సూచించిన మార్గం ప్రతిదీ దేశ సైతం కోసమేనని అన్నారు. స్వామి వివేకానంద బోధనలు నేటికీ యువతలో దేశభక్తిని, ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేలా ఉంటాయని అన్నారు. ప్రపంచ దేశాలు కూడా స్వామి వివేకానంద బోధనల పట్ల ఆకర్షితులయ్యారని అన్నారుస్వామి వివేకానంద అంటే పేరు కాదని, ఈ దేశ ఆధ్యాత్మికత, యువతలోని ఆత్మస్థైర్యాన్ని వెలిగే తీసే ఒక మార్గం అని అన్నారు.మహబూబాబాద్ పట్టణనీ అభివృద్ధిపథంలో అందరం కలిసి చేద్దమన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, మున్సిపల్ చైర్మన్ ,వైస్ చైర్మన్, వార్డ్ కౌన్సిలర్లు, వివిధ కుల సంఘాల నాయకులు, జిల్లా నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# అక్రమాలకు పాల్పడితే సహించేది లేదు



**- నిలువ ఉంచిన ఇసుక సీజ్**

**- తాసిల్దార్ సైదులు**

మరిపెడ,జనవరి 04,మేజర్ న్యూస్(సూర్య):ప్రజలు అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని మరిపెడ తాసిల్దార్ దొడ్డారపు సైదులు వ్యాపారులను,ప్రజలను హెచ్చరించారు.శనివారం మరిపెడ మండలంలోని ఆజ్మీర తండా గ్రామపంచాయతీ పరిధిలోని ఆనకట్ట తండా లో అక్రమంగా నిలువ ఉంచిన 115 ట్రిప్పుల ఇసుకను స్థానిక ఎస్సై సతీష్ కుమార్ తో కలిసి సీల్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా ఇసుక రవాణా చేస్తే సహించేది లేదన్నారు. నూతనంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించు కునేవారు సంబంధిత అధికారుల అనుమతితో ఇసుక రావానా చేసుకోవాలని తెలిపారు.మీ ప్రాంతంలో ఎవరైనా అక్రమ వ్యాపారాలు రేషన్ బియ్యం, నల్ల బెల్లం,గంజాయి,నాటు సారాయి,వ్యాపారాలకు పాల్పడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.సమాచారము ఇచ్చినటువంటి వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# తమ డిమాండ్ ను పరిష్కరించాలి

**- కొనసాగుతున్న హమాలీ కార్మికుల సమ్మె**

మరిపెడ,జనవరి 04 మేజర్ న్యూస్మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో సివిల్ సప్లై హమాలీ కార్మికుల నిరవధిక సమ్మె కొనసాగుతుంది.తమ డిమాండ్ల ను పరిష్కరించాలని సివిల్ సప్లై హమాలీ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) ఆద్వర్యంలో హమాలీ కార్మికులు మరిపెడ మండల కేంద్రంలోని సివిల్ సప్లై గోదాం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం నాలుగో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సివిల్ సప్లై హమాలీ యూనియన్ అధ్యక్షులు వెల్లుట్ల నారాయణ మాట్లాడుతూ సివిల్ సప్లై హమాలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.పెంచిన హమాలీ రేట్ల జీఓను వెంటనే అమలు చేయాలని,410 జిఓ ప్రకారం హమాలి కార్మికులను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలన్నారు.ప్రతి హమాలి కార్మికుడికి ఈఎస్ఐ కార్డు వెంటనే ఇవ్వాలని,దిగిపోయిన హమాలికి వెంటనే పించన్ ఇవ్వాలన్నారు.గోదాంలో పనిచేసే హమాలికి ఏదైనా దెబ్బ తగిలితే వెంటనే భీమా అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షుడు పి.వెంకన్న,కార్యదర్శి మల్లెపాక యాకన్న,ఉపాధ్యక్షుడు ఎం. వెంకన్న,కోశాధికారి అంజి,సభ్యులు కార్తీక్, వెంకటేష్,



వెంకన్న,బద్రు,హనుమంతు, వెంకన్న, వీరన్న,రమేష్,మధు,రమేష్, ఎల్.వెంకన్న,సైదులు,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు సేఫ్టీకి ప్రాధాన్యత ఇవ్వాలి



**- రోడ్డు భద్రతపై అవగాహన**

**- ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి**

**- ఎస్సై సంతోష్**

మరిపెడ,జనవరి 04,మేజర్ న్యూస్(సూర్య): వాహనదారులు సేఫ్టీకి ప్రాధాన్యత ఇవ్వాలని తమపైన ఆధారపడిన కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం ఆలోచించాలని మరిపెడ సెకండ్ ఎస్సై గంద్ర సంతోష్ అన్నారు.శనివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మండల పరిధిలోని వాహనదారులకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు.రోజురోజుకు వాహనాల సంఖ్య విపరీతంగా పెరగడంతో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్న ప్రస్తుత తరుణంలో రోడ్డు భద్రతపై ప్రతి ఒక్క వాహనదారుడు శ్రద్ధ వహించాలని,ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ సేఫ్టీకి ప్రాధాన్యత ఇస్తూ వాహనాలు నడపాలని,ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని,ఇన్సూరెన్స్ ప్రీమియం సమయం ప్రకారం చెల్లించాలని,నిబంధనలు పాటించని వారిపైన ప్రస్తుత చట్టం ప్రకారం అధిక జరిమానా పడే అవకాశం ఉన్నందున జాగ్రత్త వహించాలని వాహనదారులను ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ కాటయ్య,కానిస్టేబుల్ స్వామి,ఇతర సిబ్బంది సందీప్,వాహనదారులు,తదితరులు పాల్గొన్నారు.

## దొరవారి తిమ్మాపురంలో వరి నారు మడులను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్



గూడూరు జనవరి 4 మేజర్ న్యూస్( సూర్య ): గూడూరు మండలం దొరవారి తిమ్మాపురం గ్రామంలో వరి నారుమడులను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ ఈ సందర్భంగా అక్కడి రైతులతో వారు మాట్లాడుతూవరి నారు పోసిన వారు ప్రస్తుతం నమోదు అవుతున్న చల్లటి ఉష్ణోగ్రతల వల్ల వరి నారుమడిలో జింక్ ధాతు లోపం ఏర్పడే అవకాశం ఉంది కనుక ఈ లక్షణాలు గమనించినట్లైతే దాని నివారణకు 2 గ్రా. జింక్ సల్ఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.నాట్లు వేసిన వరిలో కాండం తొలుచు పురుగు ఆశించడం గమనించినట్లైతే దాని నివారణకు. 4 కిలోలు క్లోరాంట్రనిలిప్రోల్ 0.4 ఎంజి గుళికలను ఒక ఎకరానికి వేసుకోవాలి అని తెలిపారు.

అలాగే మొక్కజొన్న పంటలో కనుక కత్తెర పురుగు ఆశించడం గమనించినట్లైతే, ఎకరానికి 10 చొప్పున లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలి. 1 లీటరు 1500 పి.పి.ఎం వేపనూనె 200 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలి. ఒకవేళ పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నట్లైతే, 0.3 మి. లీ. క్లోరాంట్రనిలిప్రోల్ (లేదా) 0.4 గ్రా. ఇమామెక్టిన్ బెంజోయెట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి అని రైతులకు పలు సూచనలు సలహాలు సూచించారు ఈ కార్యక్రమంలో వారి వెంట వ్యవసాయ విస్తరణ అధికారి వినయ్ కుమార్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్ కు గండి సాయి ఎంపిక

**- మరిపెడ మోడల్ స్కూల్ విద్యార్థి అత్యుత్తమ ప్రతిభ**

**- జిల్లాస్థాయి పోటీల్లో తృతీయ స్థానంలో విజయం**



మరిపెడ,జనవరి 04,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మోడల్ స్కూలుకు చెందిన పదవ తరగతి విద్యార్థి గండి సాయి గౌడ్ రాష్ట్రస్థాయి సోషల్ టాలెంట్ టెస్టులో ఎంపికయ్యాడు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన సోషల్ టాలెంట్ టెస్టులో గండి సాయి గౌడ్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు.ఈ సందర్భంగా జిల్లా స్థాయి టాలెంట్ టెస్టులు తృతీయ స్థానంలో విజయం సాధించి రాష్ట్ర స్థాయి సోషల టాలెంట్ టెస్ట్కి ఎంపికైనట్లు మరిపెడ ఎంఈఓ అనితా దేవి తెలిపారు. మరిపెడ ఉన్నత పాఠశాలలో బహుమతులను ప్రకటించారు.ఇటీవల మండల స్థాయిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించినట్లు తెలిపారు. టాలెంట్ టెస్ట్ నిర్వహించడంలో భవిష్యత్ తరాలకు ఇది ఎంతో ఉపయోగమన్నారు. అంతేగాక ఇలాంటి టెస్టుల ద్వారా వార్షిక పరీక్షలు తదితర ఎంట్రెన్స్ టెస్టులకు ఇది ఎంతో విద్యార్థులకు ఉపయోగకరమన్నారు.

## మాజీఎమ్మెల్యేశంకర్ నాయక్ ను కలిసినబిఆర్ఎస్ నేత బత్తిని అనిల్ గౌడ్



నెల్లికుదురుజనవరి 4 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని ఎర్రబెల్లిగూడెం మాజీ ఎంపీటీసీ ఎంపిటిసిలఫోరం మండలఅధ్యక్షులు బత్తిని అనిల్ గౌడ్ ఇటీవల అయ్యప్ప మాలధారణ ధరించి అయ్యప్ప సన్నిధానం శబరిమల యాత్రముగిసిన అనంతరంశనివారంమాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ తొర్రూరు ఊకల్ లోని తనస్వగృహానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి,అయ్యప్ప స్వామి ప్రతిమతో పాటుగా ప్రసాదాన్ని అందజేశారు.వారి వెంట వారి కుమారుడుసుధాకర్ రావు(క్రిష్),గడల రాము,గుగులోతు సుధాకర్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నిరుద్యోగ జేఏసీ జిల్లా చైర్మన్ పంతం విజయేందర్





తొర్రూరు జనవరి04(సూర్య మేజర్ న్యూస్)పట్టణ కేంద్రంలో తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ జేఏసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాలకుర్తి శాసన సభ్యురాలు అనుమాండ్ల యశస్విని రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నిరుద్యోగ జేఏసీ జిల్లా చైర్మన్ పంతం విజయేందర్ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్చాను అందించి శాలువా తో సన్మానించారు ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి పాలకుర్తి ప్రజలకు ఎప్పటికీ అండగా ఉండి వారి అభివృద్ధికి కృషి చేయాలని ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ నూతన సంవత్సరంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నిరుద్యోగ జేఏసీ నాయకులు వేల్పుగొండ సురేష్ ఉప్పలయ్య రమేష్ వెంకన్న వేల్పుగొండ నరేష్ శ్రీనివాస్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఓ ఫారాలు నమోదు చేయకుంటే కఠిన చర్యలు

### -ఎరువులు, పురుగు మందుల దుకాణాల ఆకస్మిక తనిఖీ

### -జిల్లా వ్యవసాయశాఖాధికారిణి విజయ నిర్మల



కురవి జనవరి 4,మేజర్ న్యూస్ (సూర్య):కురవి మండల పరిధిలోని పలుగ్రామాల్లో గల ఎరువులు, విత్తనాలు పురుగుల మందుల దుకాణాలను జిల్లా వ్యవసాయ శాఖాధికారిణి విజయ నిర్మల శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.దుకాణాల్లో స్టాక్ రిజిస్ట్రర్‌లు, బిల్ బుక్కులను పరిశీలించారు.రైతులు ఎరువులు కొనుగోలు చేసిన సమయంలో విధిగా బిల్లులు ఇవ్వాలని, దుకాణాల ఎదుట ధరల పట్టిక ఏర్పాటు చేయాలని సూచించారు. రైతులకు బిల్లులు సరిగా ఇవ్వని డీలర్లకు లైసెన్సు రద్దు చేస్తామని హెచ్చరించారు.దుకాణాదారులు ఓ ఫారాలు నమోదు చేయకుండా ఎరువుల వ్యాపారం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి నరసింహ రావు ను ఆదేశించారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులను బెదిరించడం సరికాదు




### టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల సాంబయ్య

కొత్తగూడ, జనవరి 04 (మేజర్ న్యూస్ (సూర్య) సమాన పనికి సమాన వేతనమనే సహజ న్యాయాన్ని అమలు చేయాలని 25 రోజులుగా సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించకుండా ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించడం సరికాదని టీపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల సాంబయ్య అన్నారు.జిల్లా శాఖ ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్లను మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలు సమాజానికి అవసరమయ్యే పౌరులుగా తయారవుతున్నారని అన్నారు.నాణ్యమైన, విశాల దృక్పథం, నైతిక విలువలతో కూడిన నాణ్యమైన విద్య అందుతున్న ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అప్పుడే మరచిపోతే ఎలా అని ప్రశ్నించారు. టీ తాగే అంత సమయంలోనే సమస్యను పరిష్కరిస్తామని చెప్పిన మాటలు గుర్తు చేసుకోవాలన్నారు. శ్రమదోపిడికి ఆస్కారం లేకుండా ఒకే రకమైన శ్రమకు ఒకే రకమైన వేతనం అన్న సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. న్యాయం కోసం అర్థిస్తున్న వారిని ఉద్యోగాల నుండి తొలగిస్తామని బెదిరించడం మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తీగల. రమేష్ ,మేడ. నరసింహారావు మరియు కమిటీ సభ్యులు యాదగిరి, సూర్యనారాయణ, భరత్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

# నిరు పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



### ఎమ్మెల్యే మురళి నాయక్

### ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ పనులకు శంఖుస్థాపన

కేసముద్రం,డిసెంబర్ 4, మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్రంలోని నిరుపేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. కేసముద్రం మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణం లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన మోడల్ హౌస్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మురళి నాయక్ కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నిలువ నీడలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల తో సొంతింటి కల సాకారం అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, ఎంపిడిఓ క్రాంతి కుమారి, మాజీ జడ్పీటీసీ బండారు వెంకన్న,మాజీ ఎంపీపీ కదిరే సురేందర్,వేముల శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మహమ్మద్ ఆయాబ్ ఖాన్, చింత కుంట్ల యాదగిరి, నారాయణ రెడ్డి,కాకి విజయ, దన్నసరి మాజీ ఉప సర్పంచ్ బానోత్ వెంకన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అల్లం గణేష్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు వెంకన్న,గ్రామ కమిటీ అధ్యక్షులు పోలేపల్లి వెంకట్ రెడ్డి, నూకల వెంకటేశ్వర్లు,నరేటీ కొమరయ్య,యాకూబ్,రాము,రమేష్,సట్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిక

### పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే.

కేసముద్రం, డిసెంబర్ 4, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండలం, బేరువాడ గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు శనివారం గ్రామంలో దన్నసరి పిఎసిఎస్ మాజీ చైర్మన్ బండారు వెంకన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే మురళి నాయక్ వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ముదిగిరి చిన్న సాంబయ్య,బోడ బాల్య, బోడ రాజు,బోడ లచ్య, చిట్టిమల్ల యాకయ్య,బోడ సురేష్, బోడ వినోద్,వజ్జ రామాంజనేయులు, దారం కుసుమయ్య, బోడ కీమా, తదితరులు ఉన్నారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు జూకంటి బాల కొమురయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కదిర సురేందర్ తుపాను పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## చిరుధాన్యాల వినియోగంపై అవగాహన



కేసముద్రం,డిసెంబర్ 4, మేజర్ న్యూస్ (సూర్య): జీవన్ ఆధార్ సొసైటీ ఆధ్వర్యంలో కేసముద్రం విలేజ్ జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు శనివారం పాఠశాల హెచ్ఎం వెంకట్రాం నర్సయ్య అధ్యక్షతన చిరుధాన్యాల వినియోగంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సొసైటీ డైరెక్టర్ సాక్రుబాయి మాట్లా డుతూ..గుడ్ టచ్ బ్యాడ్ టచ్, బాల్య వివాహాలు, అక్రమ రవాణ,పిల్లల మీద జరుగుతున్న అరాచకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జేఏఎస్ కాంతమ్మ తోపాటు పలువురు పాఠశాల టీచర్లు పాల్గొన్నారు.

## మాదర్స్ ల్యాండ్ పాఠశాలలో శ్రీ విష్ణు సహస్రనామ పారాయణము





నర్సంపేట, జనవరి 4, మేజర్ న్యూస్ (సూర్య):స్థానిక నర్సంపేట, నెక్కొండ రోడ్ గల మదర్స్ ల్యాండ్ ఉన్నత పాఠశాలలో సాయంత్రం 6 గంటలకు ప్రజ్ఞ సంస్కార విభాగం వికాస తరంగిని ఆధ్వర్యంలో శ్రీ విష్ణు సహస్రనామ పారాయణము ఘనంగా నిర్వహించారు. కరెస్పాండంట్ శ్రీ పాశికంటి నవిత రమేష్ మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్ స్వామి వారి మంగళషాషనాలతో వికాస తరంగిని ప్రజ్ఞ సంస్కార్ విద్యార్థి దశలోనే ఆధ్యాత్మిక భావాలు కలిగే విధంగా మరియు చదువులో పరిజ్ఞానం మెరుగుపడే విధంగా ఉపాయుక్తం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీ ఎంవీ. కృష్ణా రావు, కార్యదర్శి రంగనాధ స్వామి, మెరుగోజు రేణుక, గొట్టేపర్తి త్రివేణి సంస్కార, ప్రజ్ఞ వికాస బాధ్యులు, వికాస తరంగిని సభ్యులు, మహిళలలు , పాఠశాల విద్యార్థులు శ్రీ లక్ష్మి అష్టోత్తర శ్రీ విష్ణు సహస్రనామ పారాయణంలో పాల్గొన్నారు.

# విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ పనితీరు

# విద్యపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుంది.



### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

మొగుళ్ళపల్లి జనవరి 4 మేజర్ న్యూస్ (సూర్య )విద్యా ర్థుల సంక్షేమ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి సారిస్తుందని, ప్రభుత్వానికి విద్యా, వైద్య రంగాలను రెండు కళ్లుగా భావించి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుఅన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇతర జిల్లా అధికారులతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మొగుళ్లపల్లి మండలం కొరికిశాల గ్రామంలోని మోడల్ స్కూల్ లో విద్యార్థులకు బ్లాంకెట్స్, బెడ్ షీట్స్ లను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ… సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో విద్యపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వానికి విద్యా, వైద్య రంగాలను రెండు కళ్ళగా భావించి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా, చల్లని నీటితో స్నానం చేస్తే చర్మ వ్యాధులు వస్తున్నాయని విద్యార్థులు తెలిపారు. వారి సమస్యలను జిల్లా కలెక్టర్ తో మాట్లాడి వేడి నీటి కొరకు గ్లీసర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో మెస్, డైట్ చార్జీలు పెంచలేదని, ఆ ఘనత ప్రజా ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాక్షించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సక్రమంగా సద్వినియోగం చేసుకుని ఉన్నత ఉద్యోగాలు పొందాలని సూచించారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఏకాగ్రతతో చదువుకుని ఉన్నతంగా స్థిరపడి తల్లిదండ్రులకు, విద్య నేర్పిన గురువులకు, మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి, చిట్యాల మార్కెట్ వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ, తక్కళ్ల పల్లి రాజు నడిగో డి రాము, బో ల్లపల్లి రాములు, సంపెల్లి నరసింగరావు, మండ రవీందర్ గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

# చలి కాలంలో పిల్లలు, వృద్దులు జాగ్రత్తగా ఉండాలి



### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాంబశివరావు



వరంగల్ ప్రతినిధి జనవరి4 మేజర్ న్యూస్(సూర్య)చలికాలంలో పిల్లలు వృద్దులకు ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది కనుక జాగ్రత్తగా ఉండాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అన్నారు. శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు వరంగల్ పోర్ట్ వరంగల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పర్యటించి వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన గురించి వివరించారు.సాధారణంగా చలికాలంలో చిన్నపిల్లలు, వృద్ధులు అనారోగ్య సమస్యలు ముక్కు కారడము,అస్తమ,శ్వాస కోస వ్యాధులు,హార్ట్ ఎటాక్స్ ,చర్మ సంబంధిత వ్యాధులు మొదలగునవి ఎక్కువగా వచ్చే అవకాశము ఉంటుంది. కాబట్టి ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని చిన్న పిల్లలకు,వృద్ధులకు షెటర్స్,గ్లౌజెస్,దుప్పట్లు నిండుగా కప్పుకొని చలికి గురి కాకుండా ఉండాలని సూచించారు.అలాగే ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు,వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని ఆదేశించారు.సంక్రమిత వ్యాధులు,అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని తెలిపారు.ప్రజవకు ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలని కోరారు.పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రజల ఆరోగ్య అవసరాలకు అనుగుణంగా నిర్మించారు. కాబట్టి సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు డాక్టర్ రమ్య,డెమో అనిల్ కుమార్ ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతు బరోసా ఇవ్వాలి



బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నేత చల్లా వెంకటేశ్వర్ రెడ్డి

హసన్పర్తి, జనవరి 04, మేజర్ న్యూస్ (సూర్య).రైతు బరోసా నిధులను ఎగోట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని జిల్లా బి ఆర్ ఎస్ నేత వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం. అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన కాంగ్రెస్ మ్యాని ఫెస్టో లో రైతు భరోసా కి ఎకరాకు 7500 ఇస్తామని చెప్పి ఇప్పుడు కొందరికే పరిమితం చేయాలనీ చూడటం సరి కాదన్నారు. ఐటీ కట్టే వాళ్లకు ఇవ్వడం కుదరదని సబ్ కమిటీ నిర్ణయం పేద రైతుల పట్ల వివక్ష చూపడం మంచిది కాదని, అలాగే కౌలు రైతులను గుర్తించి రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతుబంధు పథకాన్ని ఎగొ ట్టేందుకు కుట్ర చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో 2014లో టీఆర్ఎస్ ప్రభుత్వం రైతును రాజు చేయాలని, వ్యవసాయాన్ని స్థిరికరించాలని, ఎవరూ ఆలోచించని విధంగా విప్లవాత్మకమైన పథకానికి రూపకల్పన చేశారని తెలిపారు. రైతుల మీద ప్రేమ ఉండే నాయకుడు కాబట్టి.. కేసీఆర్ రైతుకు పెట్టుబడి ఇవ్వాలని అప్పటి టీ ఆర్ ఎస్ ప్రభుత్వం మ్యాని పెస్టో లో పెట్ట కున్న రైతు బంధు పథకాన్ని ఎలాంటి షరతులు లేకుండా అమలు చేసిందన్నారు. ఒకసారి కాదు.. వరుసగా 11 సీజన్లకు దరఖాస్తు, దండం పెట్టే అక్కర్లేకుండా.. నేరుగా వారి ఖాతాల్లో నిధులు జమ చేశారు. రూ. 73 వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేసిన ఘనత అప్పటి ముఖ్య మంత్రి కేసీఆర్ గారిదే నన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని కల సమయంలో వరంగల్ లో రాహుల్ గాంధి రైతు డిక్లరేషన్ పేరిట ఏక కాలంలో 2 లక్షల రుణ మాఫీ అని 500 వడ్లకు బొనస్ , రైతులకు రైతు బరోసా, కౌలు రైతులకు రైతు బరోసా ఇస్తామని , రైతు ను రాజు ను చేస్తామని ఉపన్యాసాలు ఇచ్చి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తి అయిన కాని రైతు బరోసా ఎకరాకు 7500 జమ చేయక, లేని పోని నిర్ణయాలు తీసుకుంటూ రైతులను అయోమయానికి గురిచేయడం , రైతులకు కుట్ర చేయడానికి ప్రయత్నిస్తున్నదని అన్నారు. అలాగే రైతు కూలీల కు కూడా 12 వేలు ఇస్తామని ప్రకటనలు చేసి మాట తప్పి ఇ ప్పుడు. మరో కొత్త నాటకానికి తెరలేపి, జీవనోపాధి కోసం రైతులు తమ రైతు పాస్ పుస్తకం తొ ఐటీ కట్టి వ్యవసాయ యంత్రాలు , కొనుక్కుని జీవనం సాగించే వారి పై కక్ష సాధింపు చర్యలకు పాల్పకుండా చూడాల న్నారు. అలాగే ఎలాంటి డిక్లేరేషన్ లేకుండా రెండు సీజన్లకు గాను రైతు బరోసా డబ్బులు జమ చేయలని ప్రభుత్వాన్ని వెంకటేశ్వర్ రెడ్డి. డిమాండ్ చేశారు.

# ధర్మ సమాజ్ పార్టీ నడి కూడ మండల నూతన కమిటీ ఎన్నిక



పరకాల రూరల్ జనవరి 4 మేజర్ న్యూస్:ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు నడికూడ మండల ధర్మసమాజ్ పార్టీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హనుమకొండ జిల్లా అధ్యక్షులు మంద రమేష్ హాజరయ్యారు. వారి ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ సభ్యులు చుక్క రత్నాకర్ అధ్యక్షతన జరిగినటువంటి ఈ సమావేశంలో నడికూడ మండల కమిటీ నీ పూర్తిస్థాయిలో వేయడం జరిగింది. నడికూడ మండల అధ్యక్షులుగా కోడెపాక ప్రతాప్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల ప్రధాన కార్యదర్శిగా బుస్సతిరుపతి, ఉపాధ్యక్షులుగా మేకల ప్రవీణ్, కార్యదర్శిగా దుగ్గేల తిరుపతి, కోశాధికారిగా బొల్లె క్రాంతి రాజ్, కమిటీ సభ్యులుగా శనిగారపు అభిలాష్, బొట్ల శ్రీను, ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మండల అధ్యక్షులు కోడెపాక ప్రతాప్ మాట్లాడుతూ ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షులుగా నియమించిన జిల్లా అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇకనుండి మండలంలో పార్టీ బలోపేతం కోసం నిబద్ధతతో విధేయతతో పార్టీ ఇచ్చిన ఆదేశాల ప్రకారం పనిచేసి మరి జిల్లాలోనే మండలాన్ని ప్రథమ స్థాయిలో నిలబెట్టడానికి అహర్నిశలు కృషి కృషి చేస్తానని ఇంత చక్కటి అవకాశం కల్పించిన ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహారాజ్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూన్న అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మైదాము రవి, బరిగల బాబు, కోశాధికారి ఏసేబు, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# "సూర్య" క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ సర్పంచ్ చాడ...



పరకాల రూరల్ జనవరి 4 మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ఎప్పటికప్పుడు ప్రజలకు చేర వేసేందుకు ప్రత్యేక కథనాలు ప్రచురిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలిచే పత్రిక సూర్య దినపత్రిక అని నడి కూడ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చర్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి అన్నారు. శనివారం సూర్య దినపత్రిక రిపోర్టర్ "బాలరాజు" ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి చేతుల మీదుగా సూర్య దినపత్రిక "2025" క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ చాడా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని పేద ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలను ఎప్పటికప్పుడు ప్రచురిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని అన్నారు.

# మహాలక్ష్మి ఫర్టిలైజర్ క్యాలెండర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



మొగుళ్ల పల్లి జనవరి 4 మేజర్ న్యూస్ (సూర్య )మొగుళ్ళపల్లి మండలంలోని గణేష్ పల్లె గ్రామానికి చెందిన లింగంపల్లి తిరుపతి పెద్ద కోమటిపల్లి గ్రామంలో మహా లక్ష్మి ఫెర్టిలైజర్ షాపు నూతన సంవత్సర క్యాలెండర్ను భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ, తక్కలపల్లి రాజు నడిగోడి రాము, గజ్జి రాజకుమారి యాదవ్, నీరటి మహేందర్, బో ల్లపల్లి రాములు, శివారెడ్డి, పరిదల ప్రకాష్ రావు , మొగులపల్లి మాజీ సర్పంచ్ ధర్మారావు, తదితరులు పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం కల్పించాలి

## జిల్లా అదనపు కలెక్టరుకు వినతి పత్రం అందజేత



మొగుళ్ళపల్లి జనవరి 4 మేజర్ న్యూస్ (సూర్య )హనుమకొండ మర్రి పల్లి గూడెం, మెట్టుపల్లి మొట్లపల్లి నుండి మొగళ్లపల్లి వరకు ప్రయాణికులకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు . ఈ విషయం పై అదనపు కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు ఆయా గ్రామాల నాయకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమార స్వామి, జిల్లా నాయకులు గజ్జి రాజ్ కుమార్,ఉప అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి గాజుల రవి,లింగారెడ్డి పాల్గొన్నారు.

## ప్రతి కార్మికుడు లేబర్ కార్డు తీసుకోవాలి

## - ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో

## కార్మిక సమస్యలు పరిష్కారం

## - మండల సహాయ కార్యదర్శి సూరబోయిన బిక్షం

మరిపెడ,జనవరి 04,మేజర్ న్యూస్(సూర్య):కార్మిక సమస్యల పరిష్కారం కోసం సిఐటియు ట్రెడ్ యూనియన్ ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని బీసీ డబ్ల్యూ ఎఫ్ సిఐటియు మండల సహాయ కార్యదర్శి సూరబోయిన బిక్షం అన్నారు. శనివారం మరిపెడ పట్టణంలో భవన నిర్మాణ కార్మిక సంఘం కార్మికుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న సంఘం సిఐటియు అన్నారు. సంఘం ద్వారా కార్మిక సమస్యలు పరిష్కరించుకున్నామని పేర్కొన్నారు.ప్రతి కార్మికుడు లేబర్ కార్డు తీసుకోవాలని లేబర్ కార్డు ద్వారా కార్మికులకు ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సురబోయిన స్వరాజ్యం, సిదుముల్లా వెంకన్న, తుమ్మనబోయిన వెంకన్న, గంధసిరి వెంకన్న,బానోత్ శంకర్,భూక్యా బాలు నాయక్,బానోత్ జమ్మల నాయక్,భానోత్ వెంకన్న, తదితరులు ఉన్నారు.

# భయభ్రాంతులకు గురి చేస్తున్న వ్యక్తి అరెస్ట్

కేసముద్రం,డిసెంబర్ 4, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల కేంద్రానికి చెందిన అంగోత్ హరీష్ ( రౌడీ షీటర్ ) అనే వ్యక్తి తరచూ మెయిన్ రోడ్డు పక్కన షాప్ ల దగ్గర దౌర్జన్యం చేస్తూ,భయ భ్రాంతులకు గురి చేస్తున్న క్రమంలో అతనిపై కేసు నమోదు చేసి శనివారం రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపారు.

## సీసీ రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించాలి- వినతి పత్రం అందజేత



కేసముద్రం,డిసెంబర్ 4, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం స్టేషన్ లోని పలు సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పార్టీ టౌన్ శాఖ కార్యదర్శి, జల్లే జయరాజు ఆధ్వర్యంలో శనివారం కేసముద్రం స్టేషన్ గ్రామపంచాయతీ జూనియర్ అసిస్టెంట్ రమేష్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడిషాల వెంకన్న మాట్లాడుతూ..కేసముద్రం స్టేషన్ లోని 5వ,వార్డులో గత 2 సంవత్సరాల క్రితం సీసీ రోడ్డు వేసినప్పటికీ రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించకపోవడం శోచనీయం అన్నారు.రోడ్డు మధ్యలో విద్యుత్ స్తంభాలు ఉండడం వల్ల ప్రజలు,వాహనాల రాకపోకలకు ఇబ్బంది అవుతుందని,సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలు తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు చాగంటి కిషన్,వేల్పుగొండ సావిత్ర,సోమారపు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట ఎమ్మెల్యే మురళి నాయక్



గూడూరు జనవరి 4 మేజర్ న్యూస్ ((సూర్య): గూడూరు ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ప్రజలకు మెరుగైన వసతులు కల్పిస్తామని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ తెలిపారు. గూడూరు మండలంలో వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శనివారం శంకుస్థాపన చేశారు. ప్రజలకు ఆరోగ్య అవసరాలను తీర్చేందుకు కొత్తగా ఏర్పాటు చేసిన 108 అంబులెన్స్ ను ప్రారంభించారు. అలాగే మచ్చర్ల గ్రామంలో ఉపాధి హామీ పథకంలో చేపట్టే సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం బొద్దుగొండ గ్రామం లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం భూమి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గూడూరు ఏజెన్సీ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారంలో గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చూపిందని, ఫలితంగా ఏజెన్సీలో నేటికీ కొన్ని గ్రామాలకు సరైన రోడ్డు వసతి లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని, పేద ప్రజలకు నిలువ నీడ కల్పించేందుకు ఇందిరమ్మ ఇందులో పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. అలాగే వైద్య పరంగా ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటుందని చెప్పారు. రహదారుల నిర్మాణానికి ప్రత్యేక చర్యలు చేపట్టామని, రాబోవు రోజుల్లో ప్రతి గ్రామం నుండి మండలానికి తారు రోడ్డు ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని ప్రకటించారు.

# ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీలు అమలు చేయాలి



## సంవత్సర కాలం గడిచిన అమలుకు నోచుకోని హామీలు

## ఆందోళన బాట పట్టిన కార్మిక వర్గం

## బి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబు

నర్సంపేట, జనవరి 4, మేజర్ న్యూస్ (సూర్య):ద్యోగ, కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో పెట్టిన హామీలను అమలు చేయాలని బి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు జి రాంబాబు యాదవ్ అన్నారు. ఈరోజు వాసవి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అంగన్వాడీలకు, ఆశలకు 18 వేల రూపాయల వేతనం ఇస్తామని, కాంట్రాక్టు వ్యవస్థ ను రద్దుచేసి రెగ్యులర్ చేస్తామని, ఆటో కార్మికులకు సంవత్సరానికి 12 వేల రూపాయలు భృతి ఇస్తామని మున్సిపల్ కార్మికులకు 21 వేల వేతనం చెల్లిస్తామని ఇలా అనేక హామీలు ఇచ్చి సంవత్సర కాలం గడిచిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని అన్నారు. రాష్ట్రంలో కార్మికులు పోరుబాట పట్టారని ఇప్పటికే సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు 28 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్నారని, గ్రామపంచాయతీ కార్మికులు రేపటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేయబోతున్నారని అన్నారు. తమ హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వానికి గుర్తు చేయడానికి హైదరాబాదుకు వెళితే లాటి చార్జి చేసి అక్రమ అరెస్టుల కు పాల్పడుతున్నారని అన్నారు. భవిష్యత్తులో వచ్చే బడ్జెట్ సమావేశాలలో హామీల అమలు అయ్యే విధంగా బడ్జెట్ రూపకల్పన చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ, కార్మికులను ఏకం చేసి రంగాల వారీగా పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బి ఆర్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య, అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి, ఆశాల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సంతోష, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగుల రమేష్, హమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ ,సీనియర్ నాయకులు గుండెబోయిన కొమురయ్య, ఆశాల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బండారి మంజుల,,అంగన్వాడీ రాష్ట్ర నాయకులు రామ తార, విమల శిరీష ,రాధ ,యూనియన్ రాష్ట్ర నాయకులు నాయిని వేణు, పెరమండ్ల రవి, డివిజన్ నాయకులు తరిగొప్పుల రణధీష్ తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



కేసముద్రం,డిసెంబర్ 4, మేజర్ న్యూస్ (సూర్య):సివిల్ సప్లై కార్పొరేషన్ లో పనిచేస్తున్న హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటియుసి మండల కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా ఏఐటీయూసీ అనుబంధ సివిల్ సప్లై హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ దామోదర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంద భాస్కర్ మాట్లాడుతూ హమాలి కార్మికుల నూతన రేట్లు పెంచి జీవోను అమలు చేయకుండా కార్మికుల శ్రమను దోచుకుంటుం దన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదిగా ఉంటూ ప్రజా పంపిణీ వ్యవస్థల ద్వారా సరుకులను సకాలంలో అందజే యడంలో హమాలీలు కీలక పాత్ర వహిస్తున్నా రన్నారు. హమాలి కార్మికులకు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఎగుమతి,దిగుమతి రేట్లు పెరగాల్సి ఉండగా గత రెండు నెలల క్రితం రేట్లు పెంపుదలపై చర్చ జరిపి రాష్ట్ర ప్రభుత్వం రేట్లు పెంచుతామని హామీ ఇచ్చింది గాని దానికి సంబంధించిన జీవోను, నూతన రేట్లను నేటికీ అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ అట్టి తీర్పును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదన్నారు.

వెంటనే పెంచిన రేట్ల జీవోను అమలు చేయాలని, సివిల్ సప్లై కార్పొరేషన్ లో పనిచేస్తున్న హమాలీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, దిగిపోయిన కార్మికులకు పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, మడత నారాయణ, దాసరి సాయిలు, హమాలి యూనియన్ నాయకులు వడ్డే బోయిన లక్ష్మీ నరసయ్య,రాజు,యాకయ్య, శ్రీను, వెంకన్న, రమేష్, గణేష్ , రాజు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## దొంగ అరెస్టు దోచుకున్న
## సొత్తు రికవరీ.. సిఐ ప్రవీణ్ కుమార్

ధర్మసాగర్ డిసెంబర్ 4 (మేజర్ న్యూస్) ధర్మసాగర్ మండలం కరుణాపురంలో గతంలో జరిగిన దొంగతనం కేసులో దొంగను అరెస్ట్ చేసి దోచుకున్న సొత్తును రికవరీ చేసినట్లు సిఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. శనివారం ఈ సంఘటనపై ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 10 -2024 సంవత్సరంలో కుమ్మరిగూడెం గ్రామానికి చెందిన మహిళ కరుణాపురం చర్చిలో పోగొట్టుకున్న 2,22,500 ఐదువందల విలువగల ఆభరణాలను చోరీ చేసిన వ్యక్తి నుండి రికవరీ చేసినట్లు ఆయన తెలిపారు. ప్రార్థన నిమిత్తం కరుణాపురం చర్చికి వచ్చిన స్వర్ణ అనే మహిళ బాత్రూంలో స్నానం చేస్తుండగా తన ఆభరణాలు తీసి గోడపై పెట్టడంతో ఆ వస్తువులు కనబడకుండ పోయాయనే ఫిర్యాదుతో దర్యాప్తు చేసినట్లు ఆయన తెలిపారు. చర్చిలో ఉంటూ మేస్త్రి పని చేస్తున్న వంకాయలపాటి నరేష్ తండ్రి సింగయ్య వైస్ 40 సంవత్సరాలు అనుమానంతో ప్రశ్నించగా దొంగతనం వస్తువులు రికవరీ అయినట్లు సిఐతెలిపారు.వంకాయలపాటి నరేష్ ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచడంతో పాటు అతని నుండి బంగారు పుస్తెలతాడు, నక్లెస్, చైను, కమ్మల జత, వెండి ముక్కుపుడక, చిక్కుడు గజ్జి, కాళ్ల పట్టీలు నరేష్ నుండి స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

## దక్షిణ మధ్య రైల్వే కు ఖర్చు తగ్గించినందుకు
## సికింద్రాబాద్ డివిజన్ జనరల్ మేనేజర్ చేతుల
## మీదుగా అవార్డు అందుకున్న టి ప్రవీణ్ కుమార్



కాజీపేట డిసెంబర్ 04 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట డీజిల్ లోకో షెడ్ లో ఎలక్ట్రానిక్ ల్యాబ్ లో విధులు నిర్వహిస్తున్న తప్పెడ ప్రవీణ్ కుమార్ విధుల నిర్వహణలో భాగంగా గ్రేడ్ వన్ టెక్నీషియన్ వివిధ రకాలైనటువంటి లోకోలు ఇంటర్ పేస్ మోడల్స్ మరియు ఎన్నో రకాలైనటువంటి ఎలక్ట్రానిక్ కార్డ్స్ రిపేర్ చేయడం ఎలక్ట్రానిక్ కార్డ్స్ లోపల దొరికేటువంటి మెటీరియల్స్ తో కొన్ని రకాల కాంపోనెంట్స్ మార్కెట్లో దొరకనటువంటి మెటీరియల్స్ తో అతి తక్కువ ఖర్చుతో రిపేర్ చేసి దక్షిణ మధ్య రైల్వేకు సుమారు 2 కోట్ల 73 లక్షల రూపాయల ఖర్చును తగ్గించినందుకుగాను, దక్షిణ మధ్య రైల్వే చాలా అరుదుగా అందించే విశిష్ట రైల్వే సేవ పురస్కార్ అవార్డుని సికింద్రాబాద్ డివిషన్ జనరల్ మేనేజర్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. రైల్వే కు ఖర్చును తగ్గించి నందుకుగాను విశిష్ట రైల్వే సేవ పురస్కారాన్ని అందుకొని కాజీపేట కు వచ్చిన సందర్భంగా తోటి టెక్నీషియన్లు లోకో పైలట్లు లోకో రైల్వే సిబ్బంది టీ ప్రవీణ్ కుమార్ కు ఘన స్వాగతం పలికారు.

## సివిల్ సప్లై హమాలీల సమస్యను
## ప్రభుత్వం పరిష్కరించాలి




కొత్తగూడ, జనవరి 04 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ మండల కేంద్రంలోని సివిల్ సప్లై కార్మికులు నిరావధిక సమ్మె నాలుగో రోజుకు చేరుకుంది ఈ సందర్భంగా మండల అధ్యక్షుడుమల్లారెడ్డి మాట్లాడుతూ పెంచిన హమాలీల రేట్ల జీవోను వెంటనే అమలు చేయాలని సివిల్ సప్లై గోడౌన్ లో పనిచేస్తున్న టువంటి కార్మికులను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని ప్రతి కార్మికునికి ఇ ఎస్ ఐ కార్డులను వెంటనే ఇవ్వాలని దిగిపోయిన అమాలీలకు పెన్షన్ రూపంలో ఆర్థిక వెసులుబాటు కల్పించాలని గోడంలో పని చేస్తూ ఏదైనా ప్రమాదానికి గురైతే ఆ అమాలి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారి కుటుంబంలో ఒకరికి పని కల్పించాలని ఆయన అన్నారు ఈ సమ్మె కార్యక్రమంలో పాల్గొన్నవారు సతీష్, సూరయ్య, వెంకన్న, ఎల్లయ్య, రవి, రాజు, సాంబయ్య, యాకయ్య, కుమార్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# 21 వేల కోట్లతో పంట రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ సర్కార్ దే







## వ్యవసాయేతర భూములకు రైతుబంధు ఇచ్చి కోట్ల
## రూపాయలు దుర్వినియోగం చేశారు
## నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి
## శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి .

ధర్మసాగర్ డిసెంబర్ 4 (మేజర్ న్యూస్)దేశంలో ఎక్కడ లేని విధంగా ఒక్క సంవత్సరంలోనే 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల పంటను మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దేనిని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే, మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి అన్నారు.
ధర్మసాగర్ మండలం రాయగూడెం గ్రామంలో శనివారం నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో కడియం శ్రీహరి మాట్లాడుతూ ఈజీఎస్ నిధులతో నిర్మించనున్న గ్రామ పంచాయితీ భవనాన్ని ఫిబ్రవరి 15లోగ నిర్మాణం పూర్తి చేయాలని అన్నారు. అపుడే మార్చిలో బిల్లు రావడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. రోడ్డు కంటే తక్కువ ఎత్తులో ఉన్నందున కింద సెల్లార్ పైన గ్రామ పంచాయతీ భవనం ఉండే విధంగా ఇంజినీరింగ్ అధికారులు రీ ఎస్టిమేషన్ చేయాలని సూచించారు. అందుకు మరో 10లక్షలు మంజూరు అయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. రాయగూడెం గ్రామానికి ఈ ఏడాది 50ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఇస్తానని వెల్లడించారు. గతంలో వ్యవసాయం చేయని భూములకు, రాళ్లకు, గుట్టలకు, రియల్ ఎస్టేట్ భూములకు కూడా రైతు బందు ఇచ్చి కోట్ల రూపాయలు దుర్వినియోగం చేసారని, కానీ ఇప్పుడు ఇలా జరగకుండా నిజంగా వ్యవసాయం చేసే రైతులకు మాత్రమే రైతు భరోసా ఇవ్వనున్నట్లు అది కూడా ఈ సంక్రాంతి నుండే ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే వ్యవసాయాన్ని ప్రోత్సాహించాలనే ఉద్దేశ్యంతో సన్నాలకు క్వింటాకు 500 బోనస్ ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని ఆన్నారు. యాసంగిలో కూడా సన్నాలకు 500బోనస్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ ఉగాది నుండి రాష్ట్రంలోని తెల్ల రేషన్ కార్డు కలిగిన పేద కుటుంబాలకు రేషన్ షాప్ ల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికి ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలను ముందుకు తీసుకువెళ్తున్నామని అన్నారు. ఈ నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ మీ అందరి ఆశీర్వాదం కాంగ్రెస్ ప్రభుత్వం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో జీ.సానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, డి శ్రీనివాస్ రెడ్డి, ఏ ఈ అఖిల్, పీఏసీఎస్ చైర్మన్ గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్రపు ప్రసాద్ , మాజీ సర్పంచ్ లు , మాజీ ఎంపీటీసీలు,స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డాక్టర్ హనుమాండ్ల రాజేందర్ రెడ్డి జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు





## అన్న ప్రసాధం వితరణ చేసిన
## కౌన్సిలర్ తూనం రోజా ప్రభుదాస్
## కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తూనం శ్రవణ్ కుమార్

తొర్రూరు జనవరి 04 మేజర్ న్యూస్ (సూర్య)తొర్రూర్ మండలం చర్లపాలెం గ్రామం డాక్టర్ హనుమాండ్ల. రాజేందర్ రెడ్డి 68వ జన్మదినోత్సవాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ రాజేందర్ రెడ్డి డాక్టర్ రాజేందర్ రెడ్డి సామాజిక కార్యక్రమాలు, స్వచ్ఛంద సేవా సంస్థలకు సహాయం చేయుటలో అందరికంటే ముందు ఉంటాడు. ఇటీవల కాలంలో పాలకుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ గెలుపులో రాజేందర్ రెడ్డి ధర్మపత్ని ఝాన్సీ రాజేందర్ రెడ్డి, కోడలు మామిడాల యశస్విని రెడ్డి పాలకుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గెలుపొందుటలో ప్రధాన భూమిక పోషించినారు. అమెరికాలో స్థిరపడి వైద్య వృత్తిలో స్థిరపడి పాలకుర్తి నియోజకవర్గం ప్రజలకు సహాయం చేయడంలో ముందు ఉంటాడు. రాజేంద్ర రెడ్డి 68వ జన్మదినోత్సవాన్ని ధర్మపత్ని ఝాన్సీ రెడ్డి, కోడలు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి కుటుంబ సభ్యులు అట్టహాసంగా నిర్వహించినారు. రాజేందర్ రెడ్డి.జన్మదిన,పురస్కరించుకొని, తొర్రూర్ గెస్ట్ హౌస్ లోపల తొర్రూర్ రెండో వార్డ్ కౌన్సిలర్ పూనమ్ రోజా ప్రభుదాస్ యువ నాయకులు శ్రావణ్ కుమార్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని రాజేందర్ రెడ్డి దంపతులు హాజరై అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించినారు. కార్యక్రమంలో నాయకులు ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి నాయకులకు తినిపించినారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తొర్రూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల. తిరుపతి రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమంలో ప్రజలు రాజేందర్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని కోరుకొన్నారు.

## బదిలీపై వెళుతున్న ఎస్ఐ రాజయ్య

## ఎస్ఐ రాజయ్యకు ఘన సన్మానం



కేసముద్రం,డిసెంబర్ 4, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం సెకండ్ ఎస్ ఐ గా విధులు నిర్వహిస్తున్న కె.రాజయ్య బదిలీపై వరంగల్ కమీషనరేట్ కు వెళ్తున్న సందర్భంగా కేసముద్రం పోలీస్ స్టేషన్ లో శనివారం మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య, కేసముద్రం ఎస్ ఐ మురళీధర్ రాజ్, పోలీస్ స్టేషన్ సిబ్బంది ఎస్ ఐ రాజయ్య ను శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## పి ఆర్ టి యు ఉపాధ్యాయ

## సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

## -విద్యాశాఖ అధికారి శ్రీలత, అధ్యక్షుడు చంద్రశేఖర్



దంతాలపల్లి,జనవరి4 (సూర్య):దంతాలపల్లి మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కేంద్రంలో పిఆర్టియు మండల శాఖ అధ్యక్షులు రాగిరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీలత నూతన సంవత్సర పిఆర్టియు క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ లోకం విద్యాశాఖ ఎదుర్కొన్న అనేక సమస్యలను పిఆర్టియు సంఘమే పరిష్కరించిందని,ఇటీవల జరిగిన బదిలీలు ప్రమోషన్లలో పిఆర్టియు కృషి వల్లనే జరిగాయని తెలిపారు.ఉద్యోగ,ఉపాధ్యాయులకు మంచి పిఆర్సీ ఇప్పించిన ఘనత కూడా పిఆర్టియు దేనని తెలిపారు.రాబోవు రోజుల్లో ఉపాధ్యాయులు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించడానికి వారి సంక్షేమానికి పిఆర్టియు కృషి చేస్తుందని తెలిపారు.రాబోయే ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో పిఆర్టియు అధికార అభ్యర్థిగా పింగళి శ్రీపాల్ రెడ్డి ని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్మాస్టర్ వేణుమాధవ్ రెడ్డి, పిఆర్టియు రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షుడు బీరవెల్లి మహేందర్ రెడ్డి,మధుకర్ రెడ్డి, శ్రీదేవి,రాంబాబు ,మల్లికార్జున్ యాకమల్లయ్య,

## బాధిత కుటుంబాలకు పరామర్శ



శాయంపేట, జనవరి 4,(సూర్య న్యూస్ ) : మండల కేంద్రానికి చెందిన నవ తెలంగాణ రిపోర్టర్ బాల్నే తిలక్ బాబు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను మరియు బాసాని కైలాసం, అబ్బు భాస్కర్ రెడ్డి, మారేపల్లి సమ్మయ్య కుటుంబాలను శనివారం భూపాలపల్లి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్,మండల అధ్యక్షుడు గంగుల మనోహర్, మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, నాయకులు మరపల్లి నందం, లక్ష్మారెడ్డి, గంట శ్యామ్ సుందర్ రెడ్డి, గజే రాజేందర్, కుతాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలులో అవినీతికి ఆస్కారం లేకుండా నేరుగా లబ్ధిదారులకే -కడియం శ్రీహరి










ధర్మసాగర్ జనవరి 4 ( మేజర్ న్యూస్) ప్రభుత్వం ద్వారా అందించే సంక్షేమ పథకాలు నేరుగా మధ్యవర్తన ప్రమేయం లేకుండా నబ్ధిదారులకే అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే, మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి అన్నారు.ధర్మసాగర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ధర్మసాగర్ మండల కేంద్రంలో 35లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ధర్మసాగర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 19మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 19 లక్షల 02వేల 204 రూపాయల విలువగల చెక్కులను అలాగే 16మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 4లక్షల 98వేల 500రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే గారు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఆడ పిల్లల తల్లిదండ్రులకు ఆర్థిక చేయూత అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఆడ పిల్లల పెళ్లి చేసిన తల్లిదండ్రులకు 1లక్షా 116 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల అమలులో లబ్ధిదారులు ఎవరికీ కూడా రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని, నేరుగా లబ్ధిదారుల ఇంటికి చేర్చే బాధ్యత నాదని స్పష్టం చేశారు. ఎక్కడైనా ఎవరైనా సంక్షేమ పథకాలలో కానీ, ఇందిరమ్మ ఇళ్ల విషయంలో కానీ అవినీతికి పాల్పడితే వెంటనే తన దృష్టికి తుసుకురావాలని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి 10కోట్ల రూపాయలు ఈజిఎస్ నిధులు మంజూరు అయ్యాయని, ఈ నిధులతో నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ పంచాయతీ భవనాలు, సిసి రోడ్లు, డ్రైనేజీలు, అంగన్వాడీ భవనాల నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు. ఇందులో భాగంగానే ధర్మసాగర్ మండల కేంద్రంలో 35లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని త్వరలోనే మరిన్ని రోడ్లు కూడా నిర్మాణం చేసుకుందామని తెలిపారు. గత 15ఏళ్లుగా నియోజకవర్గం నిర్లక్ష్యానికి గురైందని కావున నియోజకవర్గ అభివృద్ధికి ఎక్కువ నిధులు కావాలని దానికి మీ అందరి సహకారం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు ఎమ్మార్వో జి సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, ధర్మసాగర్ సిఐ ప్రవీణ్ కుమార్, ఎంపీ ఓ సయ్యద్ అఫ్జల్, డి శ్రీనివాస్ రెడ్డి, ఈ నిఖిల్ ప్రజా ప్రతినిధులు మాజీ సర్పంచులు రమేష్, ఎర్రబెల్లి శరత్ చంద్ర ప్రసాద్, మాజీ ఎంపిటిసిలు లక్ష్మి, వనమాల, రొండి రాజు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్రపు.ప్రసాద్ కార్యకర్తలు, మండల పార్టీ సమన్వయకర్త బొడ్డు ప్రదీప్ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత గుట్కా, తంబాకు ,మాంజా (టంగుస్) ను పట్టుకున్న కాజీపేట పోలీసులు



కాజీపేట డిసెంబర్ 03 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్ఐ శివకృష్ణ కాజీపేట ఏరియాలోని నిషేధిత గుట్కా ప్యాకెట్లు, తంబాకు ప్యాకెట్లను అధిక ధరలకు ప్రశాంత్ నగర్ లోని కిరాణా షాప్ లో అమ్ముతుండగా నద్దునూరు ఎల్లస్వామి ని, కాజీపేట దర్గా ప్రాంతంలో ఒక పాన్ షాప్ లో నిషేధిత గుట్కా, తంబాకు ను అధిక ధరకు అమ్ముతున్న యాకూబ్ ను పట్టుకోవడం జరిగింది, మరోవైపు కేంద్ర ప్రభుత్వం నిషేధించిన మోనో గోల్డ్ చైనా మాంజాలను అమ్ముతున్నారని వచ్చిన సమాచారం మేరకు కాజీపేట సబ్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ తనిఖీలు చేయగా విష్ణుపురి కాలనీ లో అమ్ముతున్న శనిగరపు అరవింద్ మరో వ్యాపారి మహమ్మద్ ఇష్క్ యూసఫ్ ను మంద శ్రీనాథ్ ను మరో వ్యాపారి చాపల మార్కెట్లో అమ్ముతున్న మహమ్మద్ సల్మాన్ ను పట్టుకోవడం జరిగింది. వీరి దగ్గర అక్రమంగా అమ్ముతున్న 115 నిషేధిత మాంజా బండిల్స్ ను పట్టుకోవడం జరిగింది. వీటి విలువ దాదాపుగా 2 లక్షల 30 వేయిలు ఉంటుందని సిఐ సుధాకర్ రెడ్డి వివరించారు. వీరి అందరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

## జనవరి 7 మంగళవారం సహస్రాధిక చిత్రాన్న సందర్భంగా జరిగిన సమావేశం

## సంవత్సరంలో ఈ ఒక్కరోజు మాత్రమే స్వయంగా శ్వేతార్క గణపతికి నివేదన చేసే సువర్ణ అవకాశం



కాజీపేట డిసెంబర్ 04 మేజర్ న్యూస్ (సూర్య) తెలంగాణ గణపతగా లక్షలాదిమంది భక్తుల ఇంటి ఇలవేల్పు దైవంగా భాసిలుతున్న కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్క గణపతి స్వామి వారి సన్నిధిలో ప్రతి సంవత్సరం వలే ఈ సంవత్సరం కూడా పుష్య మాసంలో వచ్చే మొదటి మంగళవారం రోజున రైతుల క్షేమాన్ని కోరుతూ పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని కోరుతూ చేసే విశేష సహస్రాధిక రుచికర చిత్రాన్న పూజకై ఏర్పాట్లు జరుగుతున్నవి. ఇందుకు సంబంధించిన భక్తుల, కార్యకర్తల సమావేశమును అయినవోలు రాధాకృష్ణశర్మ, అయినవోలు సాయి కృష్ణ శర్మ నేతృత్వంలో దేవాలయంలో నిర్వహించడం జరిగింది. ఇందులో అనేకమంది భక్తులు వివిధ రాష్ట్రాల నుంచి పాల్గొని శ్రీ స్వామి వారికి చిత్రాన్నాన్ని అందిస్తారు. కావున భక్తుల సౌకర్యార్థం తగు ఏర్పాట్లను చేస్తున్నాము. ప్రతి ఒక్కరు కూడా తమ ఇంటి నుంచి ఒక కిలోమ్ బావు ప్రమాణం కలిగిన కేవలం చింతపండుతో మాత్రమే తయారుచేసిన పులిహోరను జనవరి 7వ తారీఖు మంగళవారం సాయంత్రం 5 గంటల వరకు అందించడం వలన ఆ పదార్థాన్ని అంతా కూడా ఒక రాశిలా పోసి స్వామివారికి నివేదన చేయబడుతుంది. ఇలా సంవత్సరంలో ఈ ఒక్కరోజు మాత్రమే అవకాశం ఉంటుంది కాబట్టి భక్తులందరికీ కూడా విస్తృత ప్రచారం జరిగినందున ప్రతి ఇంటి నుంచి కూడా కిలోంబావు ప్రమాణ చిత్రాన్నాన్ని భక్తులు తీసుకువస్తారు కాబట్టి తగు ఏర్పాట్లు నిర్వాహకులు చేస్తున్నారు. వివిధ ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి భక్తులకు స్వామివారి సన్నిధిలో చిత్రాన్న ప్రసాదాన్ని అందించడానికి నిర్వాహక సేవ కమిటీని ఏర్పాటు జరిగింది. భక్తులకు దర్శనంలో మరియు పూజా కైకరియాలో అన్నదానంలో ఎలాంటి లోటుబాట్లు లేకుండా దేవాలయ వ్యవస్థాపకులు అయినవోలు అనంత మల్లయ్య శర్మ సిద్ధాంతి ఆశీస్సులతో దిగ్విజయంగా నిర్వహించనున్నట్లు నిర్వాహక ఇంచార్జ్ తుమ్మ శ్రీనివాస్, గంగుల రాజిరెడ్డి, దేవులపల్లి సదానందం తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులకు సేవలను అందించడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వారు తుమ్మ శ్రీనివాస్, గంగుల రాజిరెడ్డి, పుల్యాల అరుణ్ కుమార్ రెడ్డి, దేవులపల్లి సదానందం, గడెం సాయి తేజ, వరి కోల్ సాయి, పాకా పవన్, చింతల బాబు, సుధా రామ్మోహన్, కమటాల చందు, రమాదేవి, సరోజన, సులోచన, సుజాత, రజిత, మాదాసికవిత, సబిత, అరుణ, సంధ్య, అయితఉమాదేవి, తదితరులు స్వచ్ఛందంగా సేవను అందించుటకు తమ పేర్లను ఈ సమావేశంలో నమోదు చేసుకున్నారు.

# ఘనంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ జన్మదిన వేడుకలు.




### తమ నాయకుడి జన్మదినం పురస్కరించుకొని విద్యార్థులకు ఉపయోగపడే వస్తువులను పంపిణీ చేసిన నాయకులు

కాజీపేట డిసెంబర్ 04 మేజర్ న్యూస్ (సూర్య) వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ జన్మదినాన్ని పురస్కరించుకొని యూత్ కాంగ్రెస్ వారి ఆధ్వర్యంలో కాజీపేట మండల పరిధిలో ప్రభుత్వ పాఠశాలలోని 950 విద్యార్థినిలకు స్వీట్లు పంపిణీ చేసి, అనంతరం కడిపికొండ, తరాలపల్లి, మడికొండ లో జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థి, విద్యార్థినీలకు సాయంత్రం కాలము స్నాక్స్ కోసం మూడు పాఠశాలకు కలిపి 35 వేల రూపాయలు సహాయాన్ని, మరియు బట్టుపెల్లి, కుమ్మరిగూడెం ప్రైమరీ స్కూల్ పిల్లల కి స్వీట్స్ కేఆర్ దిలీప్ రాజ్ జన్మదిన సందర్భంగా నాయకులు కడిపికొండ పాఠశాలకు మాజీ కార్పొరేటర్ బస్కే శ్రీలేఖ – కృష్ణ, తరాలపల్లి పాఠశాలకు కర్ర హరీష్ రెడ్డి, మడికొండ పాఠశాలకు బైరి లింగమూర్తి, వస్కుల శ్రీనివాస్ అందజేశారు. అనంతరం కాజీపేట మండల పరిధిలోని 154 మంది పిల్లల కి పదవ తరగతి విద్యార్థి విద్యార్థినీలకు యూత్ నాయకులు పరీక్ష అట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి నిధులు సమకూర్చి విజయవంతం చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు కర్ర హరీష్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కట్కూరి రేవంత్. జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, వర్ధన్నపేట యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బస్కే ప్రణయ్, కాజీపేట మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బోగి కృష్ణ, దాసరి కార్తీక్ యాదవ్, 45 %ఎఱజ% యూత్ అధ్యక్షులు దామరొప్పుల హరిచందర్, పైడిపాల శ్రీనివాస్, బుర్ర మధు, యూత్ నాయకులు ఆకారపు శివాజీ , బస్కే రవి, జక్కుల రాజు, జక్కుల హరీష్, రాహుల్ , దాసరి సాయి, మోజేష్, నరేష్ మరియు యూత్ నాయకులు పాలుగొన్నారు.

# ఓమ్ని మార్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆర్థిక సహాయంతో గ్రామ గ్రామాన ఆసరా స్టోర్లు




కాజిపేట్ డిసెంబర్ 04 మేజర్ న్యూస్ (సూర్య) ఓమిని మార్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు తుర్లపాటి రమేష్ బాబు కాజీపేట లోని మీడియా పాయింట్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓమిని మార్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ 1,78,500 రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆసరా స్టోర్స్ కు అందిస్తుందని, గ్రామీణ ఉద్ధరణకు అంకితమై ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం ఈ వినూత్న పథకాన్ని ప్రారంభించనున్నట్లు తెలియజేశారు. ఇది హైదరాబాదులోని డిపిఐఐటి భారత ప్రభుత్వం చే గుర్తింపు పొందిన స్టోర్స్ అని. ఓమ్ని మార్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ గ్రామీణ రిటైల్ రంగాన్ని మారుస్తూ స్త్రీలకు మరియు నిరుద్యోగ యువతకు నూతన ఉపాధి అవకాశాలను అందించే లక్ష్యంగా ఆసరా స్టోర్స్ ను ప్రారంభిస్తున్నట్లు మేము గర్వంగా చెప్పుకోక తప్పదు అని అన్నారు. గ్రామీణ యువతీ, యువత, విద్యావంతులైన నిరుద్యోగులు, మహిళ స్వయం సహాయక సంఘాలు (డబ్లు.ఎస్.హెచ్.జి.ఎస్) మరియు మహిళ ఔత్సాహిక వ్యాపారవేత్తలు లను ప్రోత్సహించేందుకు ఓమినీ మార్ట్ ప్రతి ఆసరా స్టోర్స్ కు 1,78,500 ఆర్థిక మద్దతు అందిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో మినీ హైపర్ మార్కెట్ల ఏర్పాటు చేసి సరసమైన ధరల్లో గోధుమలు, వంట సామాగ్రి, కూరగాయలు, మసాలాలు వంటి అనేక ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకురావడమే మా ఆసరా స్టోర్ల లక్ష్యం. నెంబర్ షిప్ మోడల్ ఆధారంగా రాయితీలు, ఈఎంఐ పథకాలు, క్యాష్ బ్యాక్ ఆఫర్లు అందించడంతోపాటు గ్రామీణ వినియోగదారులకు మెరుగైన సేవలను అందిస్తాము. కమ్యూనిటీ మిత్రులుగా వ్యవహరించే ఆసరా స్టోర్లు నిర్వహణకు ఓమిని మార్ట్ ఈ విధంగా ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది ఇంటింటి సభ్యత్వ నమోదు కోసం 500 గృహాలను మెంబర్ షిప్ పోర్టల్ లో నమోదు చేయడం కోసం పదివేల రూపాయలు ఇస్తుంది. నెలవారి గౌరవం వేతనం మరియు ప్రదర్శన ప్రోత్సాహకాలు వంటివి నెలకు 5000 రూపాయలు వేతనం, లక్ష్యాలను చేరితే అదనంగా 1500 రూపాయలు. ఆపరేషనల్ క్రింద అద్దెకు, విద్యుత్తు మరియు నిర్వహణ ఖర్చులకు 3,500 నెలకు ఇస్తుంది. సంవత్సరాంత ప్రోత్సాహం కింద ప్రతిపాపరులైన స్టోర్ ఆపరేటర్లకు 36 వేల రూపాయలు కంపెనీ ఇస్తుంది. ప్రచార ఖర్చు కోసం పదివేల రూపాయలు ఇస్తుంది. సభ్యత్వ దరఖాస్తు మరియు ప్రచార సామాగ్రి కోసం 2500 రూపాయలు ఇస్తుంది. ఈ మొత్తం కలుపుకొని 1,78,500 ప్యాకేజీ ద్వారా స్టోర్ నిర్వాహకులు విజయవంతంగా తమ స్టోర్లను నిర్వహించేందుకు అవసరమైన మద్దతును కంపెనీ ఇస్తుంది. గ్రామాల్లో మినీ హైపర్ మార్కెట్లు మెంబర్ షిప్ ప్రోగ్రాం తో గ్రామాలకు ప్రత్యేక ప్రయోజనాలు ఉంటాయి. వినియోగదారుల అవసరాల ఆధారంగా స్థానిక మరియు గ్లోబల్ మార్కెట్లను అనుసంధానించే ప్రదేశాల్లో స్టోర్లను ఏర్పాటు చేయబడుతుంది. క్లౌడ్ బెస్ట్ సిస్టం, సీసీటీవీ కెమెరాలు వంటి ఆధునిక స్ట్రక్చర్స్ సౌకర్యాలు కంపెనీయే అందిస్తుంది. ఈ ప్రాజెక్టు గ్రామీణ ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలను సృష్టించడం స్త్రీ సాధికారతను ప్రోత్సహించడం మరియు గ్రామీణ–పట్టణ అంతరాలను తగ్గించడమే లక్ష్యంగా ఓమిని మార్ట్ స్టోర్స్ ఉపయోగపడతాయి. 4 పి మోడల్ (ప్రోక్యూర్, ప్రాసెస్, ప్రమోట్ ,ప్రాఫిట్ షేరింగ్) ఆధారంగా సామాజికవేత్త అయినా మా కంపెనీ సిపిఓ (చీఫ్ ప్రాజెక్ట్ ఆఫీసర్) బాకీ బైరి రెడ్డి రూపొందించిన ఈ మోడల్ గ్రామీణ కమ్యూనిటీలకు స్థిరమైన ఆదాయాన్ని కల్పిస్తుంది. మొదటి దశలో 2025 జనవరి నెలలో వరంగల్ జిల్లాలో 10 ఆసరా స్టోర్లను పైలెట్ ప్రాజెక్టు కింద ప్రారంభించనున్నాము దీనికి ఒక లక్ష నుండి సుమారుగా 1,50,000 వరకు పెట్టుబడి పెట్టి ఓమ్ని మార్ట్ స్టోర్ ను ప్రారంభిస్తే వారికి ఉత్పత్తులు మరియు మౌలిక వసతుల రూపంలో పూర్తి మద్దతు రూపంలో పొందుపరుస్తాము పెట్టుబడిగా సమకూర్చిన ప్రతి రూపాయికి సాంకేతిక మౌలిక వసతులు సరుకుల రూపంలో మీకు వస్తాయి. ఓమిని మార్ట్ గ్రామీణ ప్రాంతాల్లో ఆధునిక పరిష్కారాలు మరియు స్థిరమైన వ్యాపార మోడళ్ల ద్వారా జీవన ప్రమాణాలను మెరుగు పడేందుకు మా సంస్థ నిమగ్నమై పనిచేస్తుందని ఓమినీ మార్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు తుర్లపాటి రాజేష్ బాబు అన్నారు.

# శిథిలావస్థలో కమ్యూనిటీ హాల్ బిల్డింగు

## పరిశీలించిన పీసీసీ సభ్యులు పెండెం రామానంద్





నర్సంపేట, జనవరి 4, మేజర్ న్యూస్ (సూర్య):నర్సంపేట పట్టణానికి చెందిన వల్లబ్ నగర్ ఎస్సీ కాలనీలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల శిథిలా వ్యవస్థకు చేరుకున్న కమ్యూనిటీ బిల్డింగ్ ను నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి గారి సూచన మేరకు బిల్డింగును పరిశీలించిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్.ఈ సందర్భంగా పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ మూడో వార్డులోని ఎస్సీ కాలనీలో గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో శిథిలమైన కమ్యూనిటీ హాల్ బిల్డింగ్ ను పట్టణ వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ తో కలిసి పరిశీలించారు. కమ్యూనిటీ బిల్డింగ్ సిమెంట్ వర్క్ , కాంపౌండ్, టాయిలెట్స్, కరెంట్ కు, దాదాపు 15 లక్షల అంచనాతో ఎస్టిమేషన్ వేయించడం జరిగిందన్నారు.. మిషన్ భగీరథ వల్ల వార్డులో పాడైన రోడ్లను వెంటనే మరమత్తులు చేపట్టాలని మిషన్ భగీరథ ఏఈ గారితో ఫోన్లో మాట్లాడారు.ఎస్సీ కాలనీలో పాడైన రెండు బోరింగ్ పంపులను రిపేర్ చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బీరం భరత్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శులు బిట్ల మనోహర్, జన్ను మురళి, బీరం భాస్కర్ రెడ్డి, మంచినీళ్ల నాగరాజు, అంగోతు బాలు, మంచినీళ్ల కృష్ణమూర్తి, సముద్రాల సదానందం, నాళ్ళం రవికిషన్, తాడబోయిన ప్రశాంత్, గోనెల భాస్కర్, కోమాండ్ల మధు, తప్పేట్ల రాము, సముద్రాల శ్రీనివాస్, వడ్లాల అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డిని కలిసిన నేతాజీ సేవా సమితి సభ్యులు



మహబూబాబాద్ టౌన్, జనవరి 04, మేజర్ న్యూస్(సూర్య):23 జనవరి న నేతాజీ జయంతిని (జాతీయ పరాక్రమ్ దివస్) పురస్కరించుకొనిమానుకోట పట్టణం స్థానిక రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్నటువంటి నేతాజీ విగ్రహానికి రంగులు ,మెట్లు మరియు జెండా గద్దె నిర్మించాలని నేతాజీ సేవా సమితి సభ్యులు మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ డి ఈ గారిని కలిసి ప్రతి పత్రము సమర్పించారు. కార్యక్రమంలో నేతాజీ సేవాసమితి వ్యవస్థాపకులు డాక్టర్ కందుల నాగరాజు, ప్రధాన కార్యదర్శి కుదురుపాక వివేక్, కన్వీనర్ బోనగిరి లక్ష్మీనారాయణ, సామ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రైతుబంధు ఇవ్వాలి



## మాజీ ఎమ్మెల్యే గండ్ర

శాయంపేట, జనవరి 4, ( సూర్య న్యూస్) : రైతులకి ఇస్తున్న రైతుబంధు విధానంలో ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రైతుబంధు ఇవ్వాలని భూపాలపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూగత బిఆర్ఎస్ ప్రభుత్వం లో రైతులకు ఎలాంటి షరతులు విధించకుండా రైతు బంధు పథకాన్ని అమలు చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక రైతు బంధు పథకంలో అప్లికేషన్ విధానం ద్వారా రైతులకు రైతుబంధు కల్పిస్తామని చెప్పడం మంచి పద్ధతి కాదన్నారు. అప్లికేషన్ విధానంలో మూడో వ్యక్తి చొరవతో అవినీతికి పాల్పడే అవకాశాలు ఉన్నాయని సూచించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అప్లికేషన్ విధానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయాలని కోరారు. క్యాబినెట్ సమావేశంలో రైతులకు షరతులు విధించే విధానాన్ని పునరాలోచించాలని, సమావేశంలో పాల్గొనే మంత్రులు సరైన నిర్ణయం తీసుకోవాలని అన్నారు. ఎలాంటి షరతులు లేకుండా అమలు చేస్తేనే రైతులకు లాభం చేకూరుతుందన్నారు. అధికారం చేపట్టాకరణ మాఫీ చేస్తానన్న ప్రభుత్వం చాలా గ్రామాలలో రైతులకు రుణమాఫీ చేయకుండా మాటలతో గారడీ చేసిందని విమర్శించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే గ్రామాలలో ఎంతమంది రైతులకు రుణమాఫీ చేశారో తెలియ చెప్పాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ విషయంలో ఎంతమందికి రూమున మాఫీ చేశారో చెప్పే ధైర్యం ప్రభుత్వానికి లేదని, రైతుల విషయంలో రాజకీయాలు చేయకుండా వారికి మనోధైర్యాన్ని కల్పించి, రైతులకు నష్టం కలగకుండా చూడాలని ప్రభుత్వానికి సూచించారు. గతంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చేసిన ప్రయత్నాలు సఫలీకృతమయ్యాయని, ఈనాటి ప్రభుత్వం తీసుకున్న విధానం వల్ల రైతులు నష్టపోతారని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా పునర్ ఆలోచించి రైతులకు నష్టం జరగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పిఏసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ మారేపల్లి నందం, వలుపదాసు చంద్రమౌళి,అరికెల్ల ప్రసాద్, నాయకులు గాజ రాజేందర్, మోహన్, లక్ష్మారెడ్డి, దైనంపల్లి సుమన్, రాజ్ మహమ్మద్, ఘంటా శ్యాంసుందర్ రెడ్డి, కూతాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చైనా వైరస్ పై భయపడవలసిన అవసరం లేదు

## తెలంగాణ లో హెచ్ఎంపివి వైరస్ నమోదు కాలేదు

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య

## డాక్టర్ సలహా మేరకు కనీస జాగ్రత్తలు పాటించాలి



హన్మకొండ ప్రతినిధి జనవరి4 మేజర్ న్యూస్ (సూర్య)చైనా నుండి హెచ్ఎంపీవీ (హ్యూమన్ మెటాప్న్యూమో వైరస్) మహమ్మారి గురించి పలు ఎలక్ట్రానిక్ మరియు ముద్రిత మీడియా వేదికలలో వార్తలు వస్తున్నాయని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య అన్నారు. 2025, జనవరి 3న కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ (ఎంఓహెచ్%ఉ% ఎఫ్ డబ్ల్యూ), డిజిహెచ్ఎస్ మరియు ఎన్సిడిసి డైరెక్టర్ ఒక ప్రకటనలో హెచ్ఎంపీవీ గురించి పేర్కొన్నారని తెలిపారు.ఇది శీతాకాలంలో చిన్నపిల్లలు,వృద్ధులలో సాధారణ చలిని మరియు జలుబు వంటి లక్షణాలను కలిగించే సాధారణ శ్వాస సంబంధిత వైరస్ అని తెలిపారు.ప్రస్తుతం, తెలంగాణలో హెచ్ఎంపీవీ (హ్యూమన్ మెటాప్న్యూమో వైరస్) కేసులు ఎటువంటి సమాచారం లేదు అన్నారు.ఆరోగ్య శాఖ గత సంవత్సరాలలో శ్వాస సంబంధిత ఇన్ఫెక్షన్ల డేటాను విశ్లేషించింది. 2023తో పోలిస్తే 2024 డిసెంబరులో గణనీయమైన పెరుగుదల లేదని తేలింది.

ప్రజల ఆరోగ్య రక్షణలో భాగంగా,ఆరోగ్య శాఖ కొన్ని జాగ్రత్తలు పాటించాలని సూచిస్తోంది.దగ్గు లేదా తుమ్ము సమయంలో మీ నోరు మరియు ముక్కును రుమాలు లేదా టిష్యూ పేపర్‌తో కప్పుకోవాలి.సబ్బు మరియు నీరు లేదా ఆల్కహాల్-ఆధారిత శానిటైజర్‌తో తరచుగా చేతులను శుభ్రం చేయండి.గుంపులతో కూడిన ప్రదేశాలను నివారించండిబీ ఫ్లూ ప్రభావిత వ్యక్తుల నుండి ఒక చేతి దూరం దూరంగా ఉండండి.జ్వరం, దగ్గు లేదా తుమ్ము ఉంటే ప్రజా ప్రదేశాలకు దూరంగా ఉండండి.ఎక్కువగా నీరు త్రాగండి మరియు పోషకాహార ఆహారం తీసుకోండి.సరిగా నిద్రపోవడం అవసరం.

చేతులు కలపడం.టిష్యూ పేపర్ మరియు రుమాలను పునర్వినియోగించడం. అనారోగ్యంతో ఉన్న వ్యక్తులతో సమీప సంబంధం కలిగి ఉండడం.కళ్ళు, ముక్కు, నోరు వంటి భాగాలను తరచుగా తాకడం.ప్రజా ప్రదేశాల్లో ఉమ్మడం,వైద్యుని సలహా లేకుండా స్వచ్ఛందంగా మందులు వాడడం మంచిది కాదని సూచించారు.

# బాధిత కుటుంబాలకు పరామర్శ



శాయంపేట, జనవరి 4,(సూర్య న్యూస్ ) : మండల కేంద్రానికి చెందిన నవ తెలంగాణ రిపోర్టర్ బాల్నే తిలక్ బాబు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను మరియు బాసాని కైలాసం, అబ్బు భాస్కర్ రెడ్డి, మారేపల్లి సమ్మయ్య కుటుంబాలను శనివారం భూపాలపల్లి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట పిఏసిఎస్ చైర్మన్ కుసుమ శరత్,మండల అధ్యక్షుడు గంగుల మనోహర్, మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, నాయకులు మరపల్లి నందం, లక్ష్మారెడ్డి, గంట శ్యామ్ సుందర్ రెడ్డి, గజే రాజేందర్, కుతాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మాయిలను వేధిస్తే కొత్త చట్టాల ప్రకారం కఠిన చర్యలు






మహబూబాబాద్ టౌన్, జనవరి 04, మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ ఎస్పీ శ్రీ సుధీర్ రామనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశానూసరంగా ఫాతిమా హై స్కూల్ మహబూబాబాద్ నందు షీ టీం అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ఈ అవగాహన కార్యక్రమం నందు షీ టీం ఎస్ ఐ సునంద అవగాహన కార్యక్రమంలో నూతన క్రిమినల్ చట్టాలు మరియు షీ టీం యొక్క విధులు పనితీరు భరోసా యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ గురించి వివరిస్తూ – విద్యార్థులందరూ న్యూ క్రిమినల్ లా , సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, అపరిచిత వ్యక్తులతో ఫోన్ కాల్స్ గాని వాట్సాప్ కాల్ గాని మాట్లాడవద్దని, అపరిచిత వ్యక్తులు కానీ అపరిచిత గ్రూపుల నుండి వచ్చినటువంటి తెలియని లింకులను ప్రెస్ చేయవద్దని వివరిస్తూ, ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలని, దీనిలో భాగంగా మహిళలు ఆపద సమయంలో డయల్100 సేవలను వినియోగించుకోవాలని, లేదాషీ టీమ్ నెంబరు సంప్రదించాలని . ఆడవాళ్ళు ఒంటరిగా ప్రయాణిస్తున్నప్పుడుఏదైనా సమస్య వచ్చినపుడు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి డి సేఫ్ యాప్ ( ట్రావెల్స్ సేఫ్ ) ను ప్రతి ఒక్క మహిళ ఉపయోగించుకోవాలని,ఏదైనా సమస్య వచ్చినప్పుడు మౌనంగా భరించ కుండా ముందుకు వచ్చి షీ టీమ్ ని సంప్రదించి ,వారి సమస్యలను పరిష్కరించుకొవాలని తెలపడం జరిగినది. ప్రత్యేకంగా చిన్న పిల్లలకు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ మీద అవగాహన కల్పించాలని అవసరమైన ఆత్మ రక్షణ విద్యలను నేర్చుకోవాలి అని సోషల్ మీడియా ను వాడుతున్న వారు వాటి పరిధి ని తెలుసు కోవాలని అపరిచిత వ్యక్తులతో మాట్లాడరాదని,ఒక వేళ సోషల్ మీడియా లో హరాస్మెంట్,సైబర్ క్రైమ్ కు గురి అయితే తక్షణమే షీ టీమ్ కానీ,పోలీసులకు కానీ సంప్రదించాలని తెలియపర్చనైనది. షీ టీం ను సంప్రదించడానికి క్యూ ఆర్ కోడ్ విధానాన్ని ఉపయోగించుకోవాలని,అలాగే సోషల్ మీడియా లో కూడా షీ టీం ను సంప్రదించవచ్చని తెలియచేయడం జరిగినది. ఇంకా మానవ అక్రమ వివాహ రవాణా, ఉమెన్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ క్యూఆర్ కోడ్ పిటిషన్ మరియు సైబర్ నేరాల అండ్ సైబర్ సెక్యూరిటీ సేవలు,1930, మరియు ఫోక్సో చట్టాల గురించి బాల్య గురించి 500మంది విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది .లి ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా అమ్మాయిలు వివిధ గ్రామాల నుండి వస్తుంటారు. ఎవరిని గుడ్డిగా నమ్మొద్దని తమ వ్యక్తిగత



విషయాలను వ్యక్తిగత ఫోటోలని సోషల్ మీడియాలో గాని, ఇతరులకు గాని షేర్ చేయొద్దని.. అట్టి ఫోటోలను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేసే అవకాశం ఉంటుంది, కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ ఎవరైనా అలా బ్లాక్మెయిల్ చేసినట్లయితే పరువు పోతుందని భయపడకుండా షీ టీమ్ ని సంప్రదించాలని... షీ టీం కి కంప్లైంట్ చేసినట్లయితే కంప్లైంట్ యొక్క వివరాలు గొప్యం గా ఉంచబడతాయని, బాధితురాలు షీ టీమ్ ఆఫీస్ కి రాలేని పక్షంలో షీ టీం సభ్యులే వారి దగ్గరికి వెళ్తారని కావున ఎలాంటి భయం లేకుండా కంప్లైంట్ చేయాలని, షీ టీమ్ వాట్స్ అప్ నంబర్స్ 8712656935 కి తెలియచేసిన చో తగిన చర్య తీసుకుంటామని చెప్పడం జరిగింది. భరోసా యొక్క విధులు వాటి యొక్క పనితీరు మరియు గుడ్ టచ్ బ్యాచ్ మరియు ఫోక్సో చట్టాల గురించి భరోసా కోఆర్డినేటర్ జోష్ణ వివరించారు. మానవ అక్రమ రవాణా గురించి ఉమెన్ కానిస్టేబుల్ సుప్రజా వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఫాతిమా హై స్కూల్ ప్రిన్సిపాల్ : కె. ఆరోగ్య మేరీ మరియు ఫాతిమా అధ్యాపక సిబ్బంది, షీ టీం సిబ్బంది రోహిణి రమేష్,లి భరోసా స్టాప్ రేణుక పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎమర్జెన్సీ మందులను అందుబాటులో ఉంచుకోవాలి

**హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య**

**వివిధ శాఖల అధికారులతో**

**సమీక్ష నిర్వహించిన డాక్టర్ అప్పయ్య**



హనుమకొండ ప్రతినిధి జనవరి4 మేజర్ న్యూస్ (సూర్య)హనుమకొండ జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మందులు, వ్యాక్సిన్లు టెస్టులకు కావలసినటువంటి రియేజంటులు,రాపిడ్ డయాగ్నొస్టిక్ కిట్స్ వినియోగంపై హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య వైద్యాధికారులు ,ఫార్మసిస్టులు ,ల్యాబ్ టెక్నీషియన్ లతో జూము కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. నెలవారీగావస్తున్న పేషెంట్స్ ,ఏ ఏ మందులు ఎంత మొత్తం అందుతున్నాయి ,ఎంత మొత్తం ఖర్చు అవుతున్నాయి ,కేటాయించిన త్రైమాసిక బడ్జెట్ , ఎలా ఇండెంట్ చేస్తున్నారు, ఎలా అందుతున్నాయి అనే విషయాలను పిహెచ్సీ ల వారీగా సమీక్షించారు. వ్యాక్సిన్లు, ,ఆంటీ స్నేక్ వినం,ఎంత మొత్తం అందుబాటులో ఉన్నాయో తెలుసుకుని వాటిని సరైన ఉష్ణోగ్రతలో భద్రపరచాలన్నారు .ఏ ఏదైనా పిహెచ్సీ లో ఎక్కువ సంఖ్యలో మందులు అందుబాటులో ఉన్నట్లయితే ఇతర పిహెచ్సీ కు వాటిని ట్రాన్స్ఫర్ చేయాలన్నారు. ఫార్మసిస్టులతో పాటుగా స్టాఫ్ నర్స్ మరియు ఆయుష్ ఫార్మసిస్టుల సహకారం తీసుకోవాలన్నారు. స్టాక్ రిజిస్టర్ను సరిగా మెయింటైన్ చేయాలని అలాగే, అయినవోలు కొత్తకొండ జాతరలకు సంబంధించి అదనంగా మందులు సమకూర్చుకోవాలన్నారు. ఎక్స్పైరీ తేదీని గమనించి మందులను వినియోగించుకోవాలన్నారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పిహెచ్సీ లలో మందులు, వ్యాక్సిన్లు సరిపడా అందుబాటులో ఉన్నాయని, 1203 యాంటీ ర్యాబీస్ వినం వయల్స్ ,యాంటీ స్నేక్ వినం 172 వైల్స్ అందుబాటులో ఉన్నాయని, ప్రతి పది రోజులకు ఒకసారి ఇండెంట్ చేయాలని ఆదేశించారు. ఎమర్జెన్సీ మందులు అన్ని చోట్ల అందుబాటులో ఉన్నాయని,17 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ప్రతి క్వార్టర్ అంటే మూడు మాసాలకు 51 లక్షల బడ్జెట్ కేటాయించగా అవన్నీ సెంట్రల్ డ్రగ్స్ స్టోర్ ద్వారా పిహెచ్సీ లకు అందుతున్నాయని వాటిని సంక్రమంగా వినియోగిస్తున్నారని తెలియజేశారు.